జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 08 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 153 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:05 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

- పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం ధర్మాసనం
- పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన

మిగతా1 2లో..

## నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

మూడు రాష్ట్రాల్లో ఈడీ సోదాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): రూ.750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి

మిగతా 2లో..



# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా

మిగతా 2 లో..

## బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బీసీ బిల్లును బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు

మిగతా 2 లో..

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ

2 లో

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

సీఎం రేవంత్‌తో అమిటీ వర్సిటీ ఛాన్స్‌లర్



న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి తమ వంతుగా సేవలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి అమిటీ- యూనివర్సిటీ ఛాన్స్‌లర్ అతుల్ చౌహాన్ తెలిపారు. ఢిల్లీలోని సీఎం అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డిని అమిటీ- యూనివర్సిటీ-

మిగతా 2 లో..

# కొండెక్కిన బంగారం

- భారత్‌పై ట్రంప్ సుంకాల దెబ్బ
- ఏకంగా 3600 పెరిగిన పసిడి ధర

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): ట్రంప్ సుంకాల దెబ్బకు బంగారం ధర మళ్లీ కొండెక్కి కూర్చుంది. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒకేరోజు రూ.3,600 మేర పెరిగి రూ.1.02,620 వద్ద రికార్డు స్థాయికి చేరింది. బుధవారం నాటికి దిల్లీలో 10 గ్రాముల బంగారం రూ.99,020గా ఉందని ఆలిండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. సాయంత్రం 7 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లోనూ 10 గ్రాములు రూ.1.03 లక్షలు పలుకుతోంది. అమెరికా అధ్యక్షుడు టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో మదుపర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు మళ్లిస్తున్నారు. దీంతో అంతర్జాతీయంగా పసిడికి డిమాండ్ పెరిగింది. ఆ ధరలను అనుసరించి



దేశీయంగానూ పసిడి ధరకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి ధర సైతం కిలోకు రూ.1500 మేర పెరిగి రూ.1.14 లక్షలకు చేరింది. అంతర్జాతీయ విపణి విషయానికొస్తే.. న్యూయార్క్ స్పాట్ గోల్డ్ మార్కెట్‌లో ఔన్సు 3,379 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 38.34 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర ఒక్కసారిగా పెరుగుదల వెనుక వాణిజ్య అనిశ్చితులే కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం.. అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశం

హైదరాబాద,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

మిగతా 2 లో..



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

- నామినేషన్లకు 21 చివరితేదీ.. 25న ఉపసంహారణ
- సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక

న్యూఢిల్లీ ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉ పరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా

మిగతా 12 లో..

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

- ఎన్డీయే పక్షాల భేటీలో చర్చ
- నిర్ణయం మోడీ, నడ్డాలకు అప్పగింత

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం

మిగతా 12 లో..

# జలవిలయంలోనే ఉత్తరకాశీ

జాడ తెలియకుండా పోయిన 50మంది

ధారాలిలో హృదయవిదారక దృశ్యాలు



డెహ్రాడూన్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జలవిలయంతో తల్లడిల్లుతోంది. ఈ ప్రాంతంలో వరుసగా గురువారం కూడా భారీ వర్షాలు , ఆకస్మిక వరదలతో 50 మందికి పైగా జాడ తెలియకుండా పోయారు. ఇప్పటివరకూ 70 మందిని అతికష్టం మీద కాపాడి, సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- సైన్యం

## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

హైదరాబాద్‌లో పనిచేయడం అదృష్టమని వ్యాఖ్య

హైదరాబాద్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి) :హైదరాబాద్‌లో కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో యుఎస్ కాన్సుల్ జనరల్‌గా పనిచేసే అవకాశం

మిగతా 12 లో..

## హైకోర్టులో కుప్పకూలిన మరో లాయర్

గుండెపోటుతో హఠాన్మరం చెందినట్లు గుర్తింపు

హైదరాబాద్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): హైకోర్టులో మరో లాయర్ ఒక్కసారిగా కుప్పకూలారు. కార్డియాక్ అరెస్ట్‌తో హైకోర్టు న్యాయవాది మృతి చెందారు. మృతుడిని ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన

మిగతా 12 లో..

# అందరి లెక్కలు సరిచేస్తాం

రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్

- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారు
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వెల్లడి




హైదరాబాద్, ఆగస్ట్7(ప్రజాజ్యోతి): రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని బిఎస్

మిగతా 12 లో..

# సంపాదకీయం

## స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మరిస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామినాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంతరంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చబడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధనారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటునిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

## రాజగోపాల్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్?

### సంజాయిషీ కోరనున్న క్రమశిక్షణా కమిటీ

హైదరాబాద్,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డివ్యాఖ్యలను పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీవ్రంగా పరిగణిస్తోంది.మంత్రి పదవి రాకపోవడంతో ఇటీవల వరుసగా ఆయన అసహనం వెళ్లగక్కుతున్నారు. అలాగే సిఎం రేవంత్‌పైనా ఇష్టం వచ్చినట్లుగా మాటలు తూలుతున్నారు. తరచూ సిఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ క్రమంలో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి రాజగోపాల్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడనున్నట్లు సమాచారం. తరచూ సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఆయన వ్యాఖ్యల వల్ల ప్రభుత్వానికి, పార్టీకి నష్టం కలుగుతోందని క్రమశిక్షణ కమిటీ- భావిస్తోంది. ఎల్బీనగర్ నుంచి పోటీ- చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ- చేసినట్లు- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టు-కుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలను కోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని అన్నారు. అంతకుముందు కూడా పలు సందర్భాల్లో సిఎం వ్యాఖ్యలను ఖండించారు. బోగస్ జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలను కూడా తప్పుపట్టారు.

## బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

మొదటిపేజీ తరువాయి..

తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని



అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై జాతీయ స్థాయిలో పోరాడాలనే ఢిల్లీకి వచ్చామని రేవంత్ వెల్లడించారు.

ధర్నాకు రాహుల్, ఖర్గే రాకపోవడంపై గల్లీ లీడర్లలా కిషన్‌రెడ్డి మాట్లాడటం సరికాదన్నారు. కులగణన సర్వేపై కిషన్‌రెడ్డికి ప్రెజెంటేషన్ ఇస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డి డేట్, -టైమ్, ప్లేస్ ఫిక్స్ చేస్తే.. కిషన్‌రెడ్డి అనుమానాలను అధికారులు నివృత్తి చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.

## జలవియంలోనే ఉత్తరకాశీ

మొదటిపేజీ తరువాయి..

అధికారులు తెలిపారు. పర్యావరణ , భౌగోళికపరంగా అత్యంత నాజూకుగా ఉన్న ఉత్తరకాశీలో మంగళవారం సంభవించిన విపత్తుతో ఇప్పటివరకూ కనీసం నలుగురు మృతి చెందినట్లు- నిర్ధారించారు. జాడ తెలియకుండా పోయిన వారి పరిస్థితి ఏమిటనేది తెలియడం లేదు. ప్రస్తుత పరిస్థితి గురించి అధికార గణం కూడా సరైన నిర్ధారిత సమాధానం ఇవ్వడం లేదు. దీనితో గల్లంతు అయిన వారి కుటు-ంబాలలో తీవ్ర స్థాయి నైరాశ్యం అలుముకుంది. పలు ప్రాంతాలలో భయానక పరిస్థితి మధ్య చిక్కుపడ్డ దాదాపు 65 మందిని హెలికాప్టర్ ద్వారా సురక్షితమైన మాత్లీ టౌన్‌కు తరలించినట్లు- అధికారులు తెలిపారు.ఇక ఆకస్మిక వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన ఇక్కడి ధారాలి గ్రామంలో హృదయవిదారక పరిస్థితులు ఉన్నాయి. అక్కడ శిథిలాల కింద పలువురు చిక్కుపడి ఉండటం, చావు బతుకుల మధ్య కొట్టు-మిట్టాడం వంటి ఘటనలు జరిగాయి. దీనితో ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున అధునాతన రీతిలో ఉండే హెలికాప్టర్ తరలింపుల పరికరాలను పంపించారు. వీటి ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యత్నిస్తున్నారు. అయితే పలు స్థాయిల్లో విరుచుకుపడుతున్న ఆకస్మిక వరదలతో సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఇక్కడి దుర్ఘటన గురించి తెలియగానే కేవలం పావుగంటలోనే తమ బలగాలు ధారాలి గ్రామానికి చేరాయని సైనికాధికారులు తెలిపారు. డెహ్రాడూన్‌కు 422 కిలోమీటర్ల దూరంలో ఉన్న మాత్లీ టౌన్ ముంపు ఇతరత్రా ముప్పునకు అతీతంగా ఉండటంతో బాధితులను అక్కడికి చేర్చే ప్రక్రియ సైన్యం ద్వారా యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేశారు. ఇప్పుడు గల్లంతయిన వ్యక్తుల జాబితాలో పలువురు పౌరులు , తొమ్మండుగురు జవాన్లు , ఓ సైనికాధికారి, ఇతరత్రా సైనిక సిబ్బంది ఉన్నట్లు- వెల్లడైంది.పలు ప్రాంతాలలో ఏ క్షణంలో మెరుపు వేగపు వరదలు వచ్చిపడుతాయో అనే భయాలు వేటాడుతున్నాయి.

## బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

మొదటిపేజీ తరువాయి..

బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉ ందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉ ంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉ న్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

## హైదరాబాద్‌లో వర్ష బీభత్సం



మొదటిపేజీ తరువాయి..

పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిట్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉ ంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు-ంబసభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

## నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

మొదటిపేజీ తరువాయి..

సోదాలు నిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉ న్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

## తెలంగాణ విద్యారంగం అభివృద్ధికి కృషి

మొదటిపేజీ తరువాయి..

ఛాన్సలర్ అతుల్ చౌహాన్ గురువారం కలిశారు. తెలంగాణలో తమ యూనివర్సిటీ- ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర వేసినందుకు ముఖ్యమంత్రికి ఛాన్సలర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ-తో తాము ఒప్పందం చేసుకుంటామని... స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో భాగస్వాముల వుతామని చౌహాన్ సీఎంకు తెలియజేశారు. మెరుగైన వసతులు, నాణ్యమైన విద్యా బోధనతో ఇప్పటికే అమిటీ-కి మంచి పేరు ఉందని.... తెలంగాణలో మరింతగా రాణించేందుకు కృషి చేస్తామని సీఎంకు చౌహన్ తెలిపారు. కార్యక్రమంలో అమిటీ- యూనివర్సిటీ- ప్రతినిధి రామచంద్రం పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాయ్ పాట కార్యక్రమం

**మంచిర్యాల, 7, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె-5 గనిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాయ్ పాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు .ఇందులో భాగంగా కార్మికులను కలిశారు. గనిలో కోల్ కట్టర్లకు సంబంధించిన నాణ్యమైన డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్లు కొరత ఉన్నందువలన వెంటనే సరఫరా చెయ్యాలని, లైన్ మెన్లకు నాణ్యమైన పనిమిట్లు కొరత ఉన్నందువలన వెంటనే సరఫరా చేయాలని, మైనింగ్ స్టాప్ సర్దార్లకు, షార్ట్ ఫైర్స్ ఓవర్ టైమ్ చేసినవారికి ఓటి కల్పించాలని నాయకులు కోరారు. 2023 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కంపెనీ అవసర నిమిత్తం సర్ఫేస్‌లో పనిచేసిన వివిధ డెసిగ్నేషన్స్ వారీగా మొత్తం 153 మంది కార్మికులకు అండర్ గ్రౌండ్ అలవెన్స్ ఏక మొత్తంగా కట్ చేయడం దుర్మార్గమని, యాజమాన్యం మానవీయ కోణంలో ఆలోచించి వెంటనే రికవరీ అయినటువంటి అమౌంట్ ను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులపై పెరిగిన పని భారాన్ని తగ్గించాలన్నారు. సమస్యలను పైన గని మేనేజర్ సుధీర్ కుమార్ జా దృష్టికి తీసుకు వెళ్లగా ఈ సమస్యల పైన సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తా మని గని మేనేజర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, ఫిట్ సెక్రెటరీ దుర్గం రవికుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ పాపిరెడ్డి ఏరియా నాయకులు గోవిందరాల రమేష్, ఉడాల మల్లేష్, సాదుల భాస్కర్, కుమారస్వామి, ఉత్తేజి రెడ్డి, మల్లేష్, జాడి శ్రీనివాస్, సురేందర్, శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకటి నుంచి 19 సంవత్సరంల లోపు పిల్లలకు ఆగస్టు 11న నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

- మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్
- "జాతీయ నులిపురుగుల దినోత్సవం నేషనల్ డి వార్మింగ్ డే" పోస్టర్లు, కరపత్రాల విడుదల



**మంచిర్యాల, 7, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** ఒకటి నుంచి 19 సంవత్సరంల లోపు పిల్లలకు ఆగస్టు 11వ తేదీన సుమారు 1,58,480 పిల్లలకు నులి పురుగుల నిర్మూలన కోసం మాత్రమే తినిపిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తెలిపారు .జాతీయ నులిపురుగుల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 11 నుంచి ఏర్పాటు చేసిన " జాతీయ నులిపురుగుల దినోత్సవం నేషనల్ డి వార్మింగ్ డే" 11 ఆగస్టు 2025 సందర్భంగా పోస్టర్లను కరపత్రాలను అవగాహన కార్యక్రమాల కోసం గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, ఇందులో భాగంగా జిల్లాలోని 930 అంగన్వాడి కేంద్రాలు, 650 ఆశా కార్యకర్తలు, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, 149 ఉపకేంద్రములు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు . రౌండ్ వామ్ బుక్ వాం పిన్ వామ్ మొదలైన మాంసం ద్వారా మనకు కడుపులలో నట్టలు పెరగడం వల్ల పిల్లల్లో రక్తహీనత జ్ఞాపక శక్తి కోల్పోవడం ఆకలి మందగించడం కడుపునొప్పి వాంతులు విరేచనాలు పోషకార లోపంతో బాధపడడం జరుగుతుందన్నారు . కావున పిల్లలందరికీ ఈ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆల్బెండెజ్ మాత్రలను తినిపించాలని ఆదేశించారు . ఒకటి నుంచి రెండు సంవత్సరంలోపు పిల్లలకు హాఫ్ టాబ్లెట్ చూర్ణం చేసి నీటితో కలిపి ఇవ్వాలని, అదే విధంగా రెండు నుంచి మూడు సంవత్సరంలోపు పిల్లలకు ఒక టాబ్లెట్ చూర్ణం చేసి ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరంలోపు పిల్లలందరికీ ఆల్బెండేసోలు మాత్రమే చప్పరించి నీళ్లు త్రాగుమని చెప్పాలని, ఎట్టి పరిస్థితుల్లో ఆల్బెండజోల్ మాత్రలు ఇంటికి ఇవ్వబడవని తెలిపారు . జిల్లా కలెక్టర్ ఆదేశాను సారము జిల్లాలోని విద్యా సంక్షేమ శాఖ, కాలేజీ విద్య, పాలిటెక్నిక్లు, పంచాయతీరాజ్, రెసిడెన్షియల్, మున్సిపల్, మొదలైన సిబ్బందితో అవగాహన కార్యక్రమం డిటిఎఫ్ తీసుకొనడం జరిగిందని , ముఖ్యంగా పిల్లలందరినీ మొదటి రోజు ఉండే విధంగా చూసుకోవాలని, ప్రతి కేంద్రంలో త్రాగే మంచి నీరును అందుబాటులో ఉంచుకోవాలని భోజనం చేసిన తర్వాతనే ట్యాబ్లెట్లు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లో ఖాళీ కడుపు ఉన్న వారికి ఇవ్వరాదన్నారు .ఎంతమందికి వేస్తున్నారో లిస్టులను తయారు చేసుకోవాలని, ఏదైనా అడ్వాన్స్ న్యూస్ కలిగినప్పుడు అడ్వాన్స్ ఈవెంట్స్ కలిగి నప్పుడు తక్షణమే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ఆసుపత్రులకు తరలించాలని, దీనికోసం 108 అంబులెన్స్ లను వినియోగించు కోవాలన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రభావిత ప్రాంతాలలో ప్రచారాన్ని చేయాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు వారి వారి పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ మైనారిటీ, వెల్ఫేర్ రెవెన్యూ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్, కేంద్రీయ విద్యాలయం, యూనిసెఫ్ ప్రైవేటు జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ స్కూల్స్ ,వారిని స్థానిక ప్రజాప్రతినిధులను ఇన్ వాల్వ్ చేయాలన్నారు . అందరు ఈ కార్యక్రమాన్ని విజయం చేయాలని వైద్యాధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ అనిత ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం ఆఫీసర్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, పద్మ డి పి హెచ్ ఎన్ లు పాల్గొన్నారు.

## ప్రజ్ఞ పాఠశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పండుగ



**కడెం, ఆగష్టు 7 (ప్రజా జ్యోతి) :** మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉన్న ప్రజ్ఞ ఇంగ్లిష్ మీడియం పాఠశాల లో గురు వారం ముందస్తుగా రాఖీ పం డుగను ఘనంగా జరుపు కు న్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ఒకరికొకరు రాఖీలు కట్టి సోదర-సోదరీమణుల మాన వ సంబంధాలను, మైత్రీ బంధా న్ని గుర్తుచేశారు. ఈ వేడుకలు స్కూల్ కరస్పాండెంట్ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంతో ఉ త్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థు లను ఉద్దేశించి మాట్లాడుతూ రాఖీ పండుగ భారతీయ సం స్కృతి లో అత్యంత విశిష్టమై న దని, ఇది సోదర సోదరీ మ ణుల మధ్య ప్రేమ ఆప్యాయ త, రక్షణ, భద్రత అనే విలువ లను బోధి స్తుందని అన్నారు. మన సంస్కృతి గొప్పతనాన్ని అర్థం చేసుకొని, అందులోని సారాన్ని అనుసరించాలి అని తెలిపారు. ఇందులో స్కూల్ టీచర్లు, విద్యార్థులు, తల్లి దం డ్రులు పెద్దఎత్తున పాల్గొని పం డుగ వేడుకను మరింత ఉత్సా హభరితంగా మార్చారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

## మంచిర్యాలలో వందే భారత్ రైలు నిలుపుదల చేయాలి

- మంచిర్యాల - తిరుపతి నూతన రైలు మంజూరు చేయాలి
- ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి నాయకులు రఘునాథ్
- సికింద్రాబాద్ రైల్ నిలయం రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు వినతి పత్రం





**మంచిర్యాల, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలలో వందే భారత్ రైలు నిలుపుదల చేయాలని, మంచిర్యాల తిరుపతి మధ్య నూతన రైలును మంజూరు చేయాలని రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు ఎమ్మెల్సీ అంజి రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి లు గురువారం రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవను కోరారు. సికింద్రాబాద్ లోని రైల్వే నిలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అలాగే చెన్నయ్ సెంట్రల్- భగత్ కి కోటి (జోధ్ పూర్) రైలుకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలని, హమాలివాడ రైల్వే గేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరినట్లు తెలిపారు. మంచిర్యాల మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ కూడా పాల్గొన్నారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్ఎస్‌జి 3 కేటగిరీలో ఉందని, ఏడాదికి 23 కోట్ల రూపాయల పైగా ఆదాయం, 13 లక్షలకు పైగా ప్రయాణికులు వెళ్తున్నప్పటికీ ఇక్కడ వందే భారత్ రైలు, ఇతర రైళ్లు మాత్రం నిలువడం లేదని రైల్వే జీఎం కు వివరించారు. మంచిర్యాల జిల్లా నుంచి అనేక మంది వ్యాపారస్తులు, ప్రజలు నిత్యం ఉత్తర, దక్షిణ భారత దేశం వైపు ప్రయాణం చేస్తుంటారని అయినప్పటికీ ఇక్కడ ప్రధాన రైళ్ళకు హాల్టింగ్ లభించడం లేదని జీఎం కు తెలిపారు. మంచిర్యాల లో నాగపూర్-సికింద్రాబాద్ రైలు మంచిర్యాలలో రైలు నిలుపుదల చేస్తే ప్రజలకు ఉపయోగక రంగా ఉంటుందని రైల్వేకు ఆదాయం వస్తుందని తెలిపారు. చెన్నై సెంట్రల్ నుండి భగత్‌కి కోటి (జోధ్ పూర్) వెళ్లే వీక్లీ రైలు వరంగల్ తర్వాత బల్లార్షా లో హాల్టింగ్ ఉందని కావున రాజస్థాన్ వెళ్ళే ప్రయాణికుల సౌకర్యం కోసం మంచిర్యాల రైల్వే స్టేషన్ లో రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి నిత్యం వేల మంది ప్రజలు తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తూ ఉంటారని అయినప్పటికీ మంచిర్యాల నుంచి తిరుపతికి రైలు లేకపోవడంతో ఇక్కడి ప్రయాణికులు కరీంనగర్, వరంగల్ లకు వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి ఉందని కావున మంచిర్యాల నుంచి తిరుపతికి నూతన రైలు ఏర్పాటు చేస్తే రైల్వేకు ఆదాయంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మంచిర్యాల పట్టణం హమాలివాడ అండర్ బ్రిడ్జి నిర్మాణం అనంతరం రైల్వే గేట్ మూసివేయడంతో నిత్యం టు టౌన్ కు వెళ్లే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సౌకర్యార్థం పాత రైల్వే గేట్ వద్ద గుడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరామన్నారు.

## సింగరేణి సీపీఆర్వో ఎస్‌డిఎం సుభానికి డాక్టర్ సివిఎన్ - పిఆర్ఎస్ఐ జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్ పురస్కారం

**సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు**






**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం సుభాని ప్రతిష్టాత్మక డాక్టర్ సి.వి నరసింహారెడ్డి-పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి ఉత్తమ పిఆర్ మేనేజర్-2025 పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ హాల్ లో జరిగిన నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఎడ్యుకేషన్ డే ఉత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి ఈ అవార్డును ఎస్.డి.ఎం. సుభాని కి ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజమ్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (నిథమ్) డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అజిత్ పాఠక్, పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ పత్రిక ఎడిటర్ వై బాబ్జి, పిఆర్ఎస్ఐ హైదరాబాద్ ఛాప్టర్ అధ్యక్షులు శ్రీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థలోని 12 ఏరియాలలో ప్రజా సంబంధాలను పటిష్టంగా నిర్వహిస్తూ, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ కార్మికులను చైతన్యపరచడంలో, సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడంలో ఎస్.డి.ఎం సుభాని సీపీఆర్వో హోదాలో తమదైన పాత్రను పోషించారని కొనియాడారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ మాధ్యమాలైన కరపత్రాలు, పోస్టర్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, వారం వారం సింగరేణి స్రవంతి వంటి అనేక కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిస్తూ ద్విముఖ కమ్యూనికేషన్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సీపీఆర్వో ఎస్.డి.ఎం సుభానికి బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దేశంలో బొగ్గు పరిశ్రమల్లో సింగరేణి సంస్థ ప్రజా సంబంధాలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజా సంబంధాల విభాగంలో గల అన్ని రకాల మాధ్యమాలను సింగరేణి పబ్లిక్ రిలేషన్స్ శాఖ సమర్థంగా వినియోగిస్తూ వస్తోందని నిర్వాహకులు కొనియాడారు. ఎస్‌డిఎం సుభానికి జాతీయ స్థాయిలో ఉత్తమ పిఆర్ మేనేజర్ అవార్డు రావడం పట్ల సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన అభినందనలు తెలిపారు. ఇది సింగరేణిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకే కాకుండా ప్రజలకు తెలియజేయడంలో సింగరేణి ప్రజా సంబంధాల శాఖ చేస్తున్న కృషికి లభించిన గుర్తింపు అని ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయికి సింగరేణిని తీసుకెళ్లాలన్న లక్ష్యాలకు అనుగుణంగా కార్మికులను సన్నద్ధం చేయడంలో ప్రజా సంబంధాల విభాగం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.

## జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం





**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలో 11 వ జాతీయ చేనేత దినోత్సవాన్ని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు మంచిర్యాల జిల్లా లోని హాజీపూర్ మండల్ పడ్తన పెల్లి గ్రామానికి చెందిన చిందం లింగయ్య, అంకం లచ్చయ్య చేనేత కార్మికులకు పూల బోకేలు అందజేసి శాలువతో ఘనంగా సన్మానము చేసినారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ, చేనేత అంటేనే చైతన్యమని, అలాంటి చేనేత కార్మికులను ప్రభుత్వాలు ఓట్ల కోసం వాడుకుంటున్నాయి తప్ప సంక్షేమం కోసం ఆలోచించిన దాఖలాలు లేవన్నారు. చేనేత అంటే వృత్తి కాదని అది మన అస్తిత్వం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల బడ్జెట్ ను విడుదల చేయాలని, చేనేతపై జిఎస్‌టిని రద్దు చేయాలని, జాతీయ చేనేత బోర్డును పునరుద్ధరించాలని, ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. అదే విధంగా పద్మశాలీయులు చేనేత కార్మికులు, రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని, మేమెంతో మకాంత వాట కోసం రాజ్యాధికారంలో వాటకొరకు తెలంగాణ జాతిపిత చేనేత సహకారోద్యమ పితమహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పోరాడాలన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో పద్మశాలీయుల సత్తా చాటాలన్నారు. పోగును వస్త్రంగా మలిచి మనిషి మనాన్ని కాపాడేది చేనేత వృత్తి అని, చేనేత వస్త్రాలనే ధరిద్దాం నేత అన్నలకు అండగా ఉందాం అని అన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు, మిత్రులకు , శ్రేయోభిలాషులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, జిల్లా బీసీజాక్ నాయకుడు గజెల్లి వెంకటయ్య, పడ్తన పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంకం కృష్ణమూర్తి , పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అడిచర్ల సాగర్ (టీచర్), శ్రీమతి కె మమత రాణి (లెక్చరర్), సంఘం నాయకులు చెరుకు నారాయణ, చెట్టు పెల్లి లక్ష్మిరాజం, దాసరి మల్లయ్య, చిందం రాజలింగు, తిరుపతి, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి పరిరక్షణ కోసం ఐఎన్టీయూసీ నిరసన



**మైన్స్, డిపార్ట్మెంట్స్‌ల వద్ద వినతి పత్రాల సమర్పణ**



**మంచిర్యాల, 7, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి పరిరక్షణ కోసం ఐఎన్టీయూసీ గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ శ్రేణులు చేపట్టిన నిరసన కార్యక్రమం శ్రీరాంపూర్ ఏరియాలో విజయవంతంగా కొనసాగింది. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాలతో, యూనియన్ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు, నాయకత్వంలో, కేంద్ర నాయకులు, శ్రేణులు ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి యాజమాన్య నిర్లక్ష్యాన్ని నిరసించారు. ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్స్ ల వద్ద యాజమాన్యాలకు అనగా అక్కడి అధికారులు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు యాజమాన్యం మొండి వైఖరిపై పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. యూనియన్ తెలిపిన ముఖ్య డిమాండ్ల ప్రకారం 31 జూలై నాటి మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దు చేసి పునః నిర్వహించాలని, అండర్ గ్రౌండ్ పని నుంచి అనారోగ్యంతో అన్ఫిట్ %శి% అయిన కార్మికులకు సర్ఫేసులో అరత గల ఉద్యోగాలు ఇవ్వాలని, హౌసింగ్ పథకం పరిధిలో సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు. అదేవిధంగా పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు అధికారుల మాదిరిగా కార్మికులకు ఇవ్వాలని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని భూగర్భ గనుల ప్రారంభం చేపట్టాలని, సేఫ్టీ ట్రైపార్టైట్ సమావేశాలు మళ్లీ ప్రారంభించి, కార్మికులకు రక్షణ కల్పించాలని, పాత క్వార్టర్ల స్థానంలో కొత్త క్వార్టర్లు నిర్మించాలని, బదిలీ విధానాన్ని రద్దు చేయాలి, ఇది అన్యాయంగా మారుతోందన్నారు. నూతన ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, ఆసుపత్రుల్లో నాణ్యమైన మందులు, డాక్టర్లు, స్టాఫ్ ఏర్పాటు చేయాలని, 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని, మారుపేర్ల సమస్య పరిష్కరించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలని, విజిలెన్స్ పెండింగ్ కేసులపై లోక్ అదాలత్ నిర్వహించాలని, మహిళా కార్మికుల కోసం ప్రత్యేక సదుపాయాలు టాయిలెట్లు, రెస్టురూమ్స్ మొదలైనవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకులు సిహెచ్ భీం రావ్, గరిగ స్వామి, కలవేని శ్యామ్, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, శీలం చిన్నయ్య, భీమ్ రవి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, ల్యాగల శ్రీనివాస్, జీవన్ జోయల్, పిన్నింటి మల్లారెడ్డి, ఆర్ గోపాల్ రెడ్డి, మనోజ్, ప్రవీణ్, చాట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

- తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమ ఐసీడీఎస్ తాండూర్ సెక్టార్ సూపర్వైజర్ స్వరూప రాణి



**తాండూర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్సుకరమని ఐసీడీఎస్ తాండూర్ సెక్టార్ సూపర్వైజర్ స్వరూప రాణి అన్నారు గురువారం రోజున మండల కేంద్రంలోని రేచిని వన్ అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారసువల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లి శిశువుకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు దరిచేరవని అన్నారు. తల్లులు చనుపాలు ఇవ్వడం వలన కాన్పు తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుంటారని తెలిపారు. ముర్రుపాలతో రోగ నిరోధకశక్తి పెరగడమే కాకుండా శిశువుకు సమతుల్యమైన పోషక ఆహారం అందుతుందని వెల్లడించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ కు విచ్చేసిన విద్యార్థులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పరాయితి సెక్రటరీ శ్రీనివాస ,%జుదీలీ% శ్రీలత. సౌజన్య. అంగన్వాడీ టీచర్స్ పిల్లల తల్లులు విద్యార్థులు పాల్గొన్నారు,,

## పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానం

- ఐసిడిఎస్ పిడి రౌఫ్ ఖాన్



**జన్నారం,ఆగస్టు7(ప్రజాజ్యోతి) :** తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని మంచిర్యాల జిల్లా ఐసిడిఎస్ పిడి రౌఫ్ ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని ఐసిడిఎస్ తపాలపూర్ సెక్టర్ ఆధ్వర్యంలో చింతగూడ రైతు వేదికలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. తల్లి శిశువుకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులు దరిచేరవని అన్నారు. తల్లులు చనుపాలు ఇవ్వడం వలన కాన్పు తర్వాత రక్తస్రావ ప్రమాదం తగ్గడంతో పాటు త్వరగా కోలుకుంటారని తెలిపారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు తాగించాలన్నారు. ముర్రుపాలతో రోగ నిరోధకశక్తి పెరగడమే కాకుండా శిశువుకు సమతుల్యమైన పోషక ఆహారం అందుతుందని వెల్లడించారు. తల్లిపాలలో పుష్కలమైన ప్రోటీన్లు, విటమిన్లు ఉండడం శిశువు రక్తహీనత బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టిక ఆహారం స్టాల్ ను సందర్శించారు. స్టాల్లో ఏర్పాటు చేసిన వివిధ రకాలైన పౌష్టికాహారం చూసి ఆనందం వ్యక్తం చేశారు. గర్భవతులు బాలింతలకు ఇచ్చే పౌష్టికారాన్ని తప్పకుండా వారికి అందించాలని సూచించారు. సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పిల్లలకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ దీపావాహిని, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఏ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, అనిత జాడి సంజీవరాణి జమున, కవితా శ్రీవాణి నిర్మల సంధ్య రాణి, విజయ సుశీల, గంగరాజు లక్ష్మి, జ్యోతి, సునీత కళావతి విజయ పద్మ స్వరూప అనిత పాల్గొన్నారు.

## పిల్లల చేతుల్లో పచ్చదనం - మొక్కల పంపిణీతో ముందడుగు

- మిమ్స్ ప్లే అండ్ హై స్కూల్ విద్యార్థుల ప్రయత్నం
- మంచిర్యాల పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలి,మొక్కల పంపిణీ






**మంచిర్యాల, 7, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణం పుర వీదుల్లో పట్టణం లోని మిమ్స్ ప్లే అండ్ హై స్కూల్ విద్యార్థులు స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం పిల్లల చేతుల్లో పచ్చదనం-మొక్కల పంపిణీతో ముందడుగు తదితర నినాదాలతో విద్యార్థులతో భారీ ర్యాలిని నిర్వహించారు . మిమ్స్ ప్లే అండ్ హై స్కూల్ నుంచి రామనగర్ ఓవర్ బ్రిడ్జి పరిసరాల మీదుగా అంబేద్కర్ ఐ.బి.చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీని కొనసాగించారు. ఐ.బి చౌరస్తా సమీపంలో మిమ్స్ ప్లే అండ్ హై స్కూల్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ -5 విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సందేశం ఇస్తూ, వారు స్థానిక ప్రజలకు వివిధ రకాల మొక్కలను అందజేశారు. విద్యార్థులు "ఒక చెట్టు - ఒక జీవితం" అనే నినాదంతో మొక్కల సంరక్షణకు పిలుపునిచ్చారు.

మొక్కలు మానవ జీవితానికి అవసరమైన ఆక్సిజన్‌ను కలిగించడం, పచ్చదనాన్ని పెంపొందించడం, మరియు వాతావరణాన్ని సమతుల్యం చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడమే కాక, ప్రజల్లో పర్యావరణంపై చైతన్యాన్ని కలిగించడంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రద్ధగా పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాల బృందం అంతా కలిసి మొక్కల పంపిణీని విజయవంతంగా నిర్వహించారు.

## రైతులకు ఎరువుల కొరత లేకుండా పకడ్బందీగా చర్యలు





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులకు సంబంధించి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్ఫరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. యూరియా నిలువలు, డి.ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు ఏడవ వార్డు సభ్యుల వినతి



**నారాయణపేట టౌన్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** ఈ నెల 9 న నారాయణపేట పట్టణంలోని ఏడవ వార్డులో జరిగే శ్రీశ్రీశ్రీ జగలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ అధికారులు చెత్త బండిని ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఆలయ కమిటీ సభ్యులతో పాటు వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ పరిసరాల్లో పేరుకుపోయిన చిత్తాను తొలగించి భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఆలయం వరకు వీధి దీపాల సౌకర్యం కల్పించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించే చూడాలన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెత్త బండిని ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఆలయ కమిటీ సభ్యులు, ఏడవ వార్డు పెద్దలు తదితరులు ఉన్నారు.

## లక్ష్మీపల్లిలో పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



**దేవరకద్ర ఆగస్టు 7 ప్రజాజ్యోతి** అన్నా చెల్లి, అక్కా తమ్ముడి అనుబంధానికి ప్రతీకైన రక్షా బంధన్ వేడుకలు దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం వైభవంగా నిర్వహించారు. నేను నీకు రక్ష ... నీవు నాకు రక్ష మనందరం మన దేశానికి, ధర్మానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం మిఠాయిలు తిని పించుకొని రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను, రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు. సోదరుల, సోదరీమణుల ప్రేమ, ఆప్యాయతలకు రక్షా బంధన్ వేడుకలు ఒక ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా రాఖీ పర్వదిన వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, తూడి నాగేశ్వర్ రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

### పోస్ట్ కార్డ్ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన
## మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్ట్ 7:** భారత కరెన్సీ నోట్ల పైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ఉండాలని చేస్తున్న పోస్ట్ కార్డ్ ఉద్యమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మద్దతు తెలిపారు. డిల్లీ లోని తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోస్ట్ కార్డ్ ఉద్యమానికి తన మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా భారతీయులందరికీ రాజ్యాంగాన్ని అందించి వారి హక్కులను వారికి అందించి భారతదేశానికి దశ దిశను నిర్దేశించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ను భారత కరెన్సీ పైన ఉంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మైత్రి యాదయ్య గోనేల శ్రీనివాస్ తుప్పలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ



**మల్దకల్ ఆగస్టు07(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల్ జిల్లాలోని మల్దకల్ మండలంలో గొర్రెలకు మేకలకు నీలి నాలుక వ్యాధి(బ్లూ టంగ్)నివారణ టీకాల కార్యక్రమం జరిగింది. గురువారం నాడు మల్దకల్ మండలం నందు అమరవాయి గ్రామంలో ఉచిత నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశు వైద్యాధికారి డా.పి.వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. జిల్లా పశు వైద్య అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ వ్యాధి పట్ల అప్రమత్తమై నివారణ చర్యలు చేపడితే గొర్రెలను ప్రాణ నష్టం నుంచి కాపాడుకోవచ్చని అన్నారు. ఈ వ్యాధి సోకిన జీవాలకు104 నుంచి107ఎఫ్ డిగ్రీల వరకు జ్వరం ఉంటుంది. వ్యాధి సోకిన గొర్రెల పెదవులు, చిగుళ్ళు వాచి పెదవుల లోపలి భాగం ఎర్రబడి చిన్న చిన్న గుల్లలు ఏర్పడతాయి. వ్యాధి చివరి దశలో నాలుక నీలిరంగంలో మారుతుంది. వర్షాకాలంలో నీలి నాలుక వ్యాధి వచ్చే అవకాశం ఉన్నందున యాజమాన్యం ముందస్తు చర్యల్లో భాగంగా గొర్రెలకు,మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1200 గొర్రెలు మరియు 50 మేకలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్వాయి పశువైద్యాధికారి డా.ఉష,జూనియర్ అసిస్టెంట్ భీమయ్య, పశు వైద్య సిబ్బంది పశుఘన సహాయకులు(లైవ్ స్టాక్ అసిస్టెంట్) గోవర్ధన్, సిబ్బంది మధు, గోపాల్ మిత్ర ఆంజనేయుల పాల్గొనటం జరిగింది.

## ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** వ్యాపార పరంగా చేనేత కార్మికులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని ఆర్థిక సాధికారత సాధించేందుకు ప్రభుత్వం ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని చేనేత కార్మికులందరికీ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు అందజేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఉత్తమ చేనేత కార్మికులకు శాలువ, మెమొంటోలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేతన్న భీమా, లక్ష రూపాయల రుణ మాఫీ, నేతన్న పొదుపు వంటి పథకాల ద్వారా చేనేత కార్మికులను ఆదుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ద్వారా ఇటీవలే లక్ష రూపాయల వరకు ఉన్న చేనేత రుణాలను మాఫీ చేయడం జరిగిందని, చేనేత భరోసా కొరకు ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు సైతం ఆహ్వానించిందని గుర్తుచేసారు. చేనేత కార్మికులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకునేందుందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా శిక్షణ సైతం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం ద్వారా కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందని, వీటన్నింటినీ చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకొని మెరుగైన వస్త్ర ఉత్పత్తులు చేసి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని సూచించారు. జిల్లాలోని చేనేత కార్మికులు తయారు చేసిన వస్తువులు, వస్త్రాలు ఇస్తే వాటికి డబ్బులు ఇవ్వటమే కాకుండా వాటిని కలెక్టరేట్ లో ప్రచార నిమిత్తం నమూనా గా పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు ప్రతి సోమవారం చేనేత దుస్తులు వేసుకొని విధులకు హాజరు అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా చేనేత కార్మికులు సైతం ఆధునిక సాంకేతికత సహాయంతో నాణ్యమైన కొంగొత్త వస్త్రాలు ఉత్పత్తి చేసి పోటీ ప్రపంచంలో నిలబడాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. జిల్లాలో 590 మంది చేనేత కార్మికులకు చేనేత పింఛన్లు ఇస్తున్నట్టు తెలిపారు. బ్యాంక్ లింకేజి రుణాలు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు మాధవి, హితస్విని, ఫజియ సుల్తానా, ఉపన్యాస పోటీలో ఎస్. నవ్య, సౌమ్య, గౌతమిలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమెంటోలు బహూకరించారు. అనంతరం కలెక్టర్, అధికారులు చేనేత స్టాళు తిలకించారు. ఈ కార్యక్రమంలో చేనేత శాఖ అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రియాంక, వెల్టూరు చేనేత సొసైటీ అధ్యక్షుడు వెంకటయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలలో విద్యార్థులకు
## ఐరన్ మందులు పంపిణీ







**దేవరకద్ర ఆగస్టు 7 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో యుపిఎస్ పాఠశాలలో గురువారము విద్యార్థులకు ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది వారు ఐరన్ మందులను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి కూడా తప్పనిసరిగా విద్యార్థులు ఐరన్ మాత్రలు వేసుకోవాలని వైద్య అధికారులు కోరారు. బలం కోసం ఈ ఐరన్ మాత్రలు పనిచేస్తాయని వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్వాన స్థితిగా తయారైన బీటీ రోడ్లు

**దేవరకద్ర ఆగస్టు 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బసవపురం పెద్ద రాజమూర్ మధ్యలో బిటి రోడ్డు అద్వాన స్థితిగా తయారైందని ప్రజలు అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పెద్ద రాజమూర్ వాగు నుంచి ఇతర గ్రామాలకు ఇసుక బెంజ్ ల ద్వారా వెళ్లడం వల్ల బీటీ రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని వాహనదారులు ప్రజలు అంటున్నారు. రోడ్లు పూర్తిగా దెబ్బతిని పోతున్నాయని వాహనదారులు సొంత గ్రామానికి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్నదని ప్రజలు అంటున్నారు. ఈ విషయమై తాహసిల్దార్ కు సమాచారం ఇచ్చినా కూడా ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ తీసుకొని దెబ్బతిన్న బీటీ రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



### కట్టుదిట్టమైన
## భద్రత నడుమ ఈవీఎం గోదాం




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలో ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ధనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివిధ రాజకీయ నాయకులకు వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ



**దేవరకద్ర ఆగస్టు 7 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బలుసు పల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో గురువారం రేషన్ కార్డులు లబ్దిదారులకు ఆర్ ఐ శరత్ నాయక్ అధర్వ్యంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలుసుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు పుట్ట చంద్రమౌళి,రేషన్ షాప్ డీలర్ గొల్ల శ్రీ లక్ష్మీ మరియు దుబ్బా అంజనేయుల్లు. బొలగం శంకర్,వడ్డే అంజి, రాము. యాగల్ల హనుమంతు. వడ్డే పెద్ద వెంకట్ .వడ్డే భీమరాజు.అంజి. పెధమకొల నర్సిములు. గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

### – జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**కల్వకుర్తి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి):** భోజనంలో నాణ్యత లోపిస్తే కటింగ్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, బాత్ రూంలు, లైబ్రరీ తదితర వాటిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నాణ్యత లోపిస్తే అధికారులపై వేటు వేసేందుకు వెనుకాడేది లేదని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ తదితర ఖర్చులన్నింటినీ 40 శాతం మేర పెంచిందని విద్యార్థులు ఈ అవకాశాలను సద్విని పరచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... మధ్యాహ్నం భోజనం నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో కూడిన వ్యవహారంగా భావించి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పు, కారం, మంచి నూనె ఇతర సామగ్రి నాణ్యత కలిగి ఉండాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. పరిశుభ్రమైన వంట గదిలో భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని, సురక్షిత త్రాగునీరు ఏర్పాటు చేసి భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కునేలా తగిన సూచనలు చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులందరూ కష్టపడి చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యను ఆయుధంగా మల్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్ఫూర్తి నింపారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖపడవచ్చని, కుటుంబ తలరాతను మార్చగలిగే శక్తి విద్యకే ఉందని పేర్కొన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతంగా చదువుకుని నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వారి వెంట కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం ఉపాధ్యాయులు ఉన్నారు.

## సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**భీమదేవరపల్లి, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి) :** సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల గోడపత్రికను సి పిఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరీ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలు మేడ్చల్ జిల్లాలో ఈనెల20. 21 .22వ తేదీలలో జరుగుతున్నాయి మహా సభల కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాల సందర్భంగా ఈ మహా సభలో అత్యంత ప్రాముఖ్యత ఏర్పడినది వంద సంవత్సరాల్లో కమ్యూనిస్టు పార్టీ చరిత్ర పార్టీ పోరాటాలు దేశ స్వతంత్ర ఉద్యమంలో అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పార్టీ చేసిన పనులను స్మరిస్తూ భవిష్యత్తులో పార్టీని ప్రజల్లో తీసుకెళ్లడానికి అవసరమయ్యే ఆలోచనలు చేసి పార్టీని భవిష్యత్తులో పార్టీని మరింత ప్రజల్లో తీసుకెళ్లి బలమైన ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేస్తుందని చెప్పారు .అదేవిధంగా రాష్ట్రంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచల రమాదేవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొంగల రామచంద్రారెడ్డి ,మండల కార్యదర్శి ఆదరి రమేష్ ,నాయకులు సుంచు కుమారస్వామి , కిషన్ ,చిలుక శ్రీను ,బోడ బాలరాజు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాముల్కనూరు ఆదర్శ పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు





**భీమదేవరపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) :** మండలంలో గల ముల్కనూరు ఆదర్శ పాఠశాలలో గురువారం ఇంటర్మీడియట్ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి వీరేశం హాజరయ్యి విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకుంటేనే జీవితంలో స్థిరపడతారని అన్నారు. ఈ వేడుకలకు అతిథులుగా పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, పాఠశాల విద్యా కమిటీ మాజీ చైర్మన్ మాడుగుల రాజకుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముజీబుర్రహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రాక్టీస్ టీచర్‌కు ఘనంగా సన్మానం



**భీమదేవరపల్లి, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి) :** ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో పనిచేయుచున్న మ్యాథమెటిక్స్ టీచర్ వడల ఆచరిత తెలంగాణ నుండి బెస్ట్ ప్రాక్టీస్ టీచర్‌గా ఎంపికై జాతీయ స్థాయిలో అమలవుతున్న నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో సిసిఆర్‌టి సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ కేంద్రంలో నిర్వహించిన 21 రోజుల శిక్షణ తీసుకుందని పాఠశాల ప్రిన్సిపల్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా బెస్ట్ ప్రాక్టీస్ టీచర్ ఆచరిత ను ఎంపీడీఓ వీరేశం, పంచాయతీ సెక్రటరీ పూర్ణచ్చందర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

## రాఖీ ఉత్సవం ఉత్సాహంగా





**హసన్‌పర్తి, ఆగస్ట్ 7 (ప్రజా జ్యోతి) :** హసన్‌పర్తి మండల కేంద్రంలో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిడబ్ల్యూఎంసీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ నేతృత్వంలో భాజపా నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ, "భారత్ విశ్వగురువుగా ఎదుగుతోంది. మన దేశ సాంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలు కూడా ఆదరిస్తున్నాయి. ఇది ప్రతి భారతీయుడిగా మనకు గర్వకారణం," అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడూ దేశ రక్షణ కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పోచమ్మ దేవాలయంలో సౌకర్యాలు కల్పించాలి

### మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్



**పరకాల, ఆగస్టు 07, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్ట ణంలోని పోచమ్మ దేవాల యంలో సౌకర్యాలు కల్పిం చాలని పరకాల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజు మున్సిపల్ వార్డ్ ఇన్చార్జికి మూడవ వార్డు మాజీ కౌన్సిలర్ పోరండ్ల సంతోష్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సంతోష్ మాట్లాడుతూ శ్రావణమాసంలో పరకాల పట్టణం మూడవ వార్డులోని అతి పెద్ద పోచమ్మ దేవాలయం నెలకొని ఉందని, నెల రోజుల పాటు పట్టణ ప్రజలు అంగరంగ వైభవంగా బోనాల జాతర జరుపుకుంటారని పేర్కొన్నారు. కానీ భూపాలపల్లి రోడ్డులోని హైవే రోడ్డు నుంచి గుడికి వెళ్లే దారి ర్యాంపు సరిగా లేనందున వాహనదారులు కాలినడకన వెళ్లే భక్తులు ఇబ్బంది పడుతున్నారని ర్యాంపు నిర్మించాలని కోరారు. అదేవిధంగా ఆల యం చుట్టూ లైట్స్ ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు.

# పెరిక వేడుకలో విద్యుత్తు అధికారులు రైతులతో పొలంబాట








**రాయపర్తి, ఆగస్టు 7, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికవేడు గ్రామంలో గురువారం ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ తెలంగాణ ఆపరేషన్ డివిజన్ వరంగల్ రూరల్ రాయపర్తి సెక్షన్ విద్యుత్తు శాఖ అధికారుల పొలం బాట కార్యక్రమాన్ని రాయపర్తి సెక్షన్ లోని పెరిక వేడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ పోలం బాట కార్యక్రమంలో వినియోగదారులకు భద్రత గురించి అవగాహన కల్పించారు. మరియు పెరికేడు గ్రామంలోని ఎస్ ఎస్-9, 63 కే వి ఎ ట్రాన్స్‌ఫార్మర్‌లో 6 ప్రమాదకరమైన ప్రదేశాలను గుర్తించి సరిదిద్దారు. ఈ కార్యక్రమంలో భాగంగా కింది ప్రమాదకరమైన ప్రదేశాలను సరిదిద్దారు. లూజ్ లైన్‌లో 3 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేశారు. 2 నం కొత్త సిఐ ఎర్త్ పైపులు ఏర్పాటు చేశారు.ఏ బి స్విచ్ మరియు డి టి అర్ స్ట్రక్చర్ సరిదిద్దారు. 5 లూజ్ స్పాన్‌లను సరిదిద్దారు. 8 నం సిపివిసి స్పేసర్‌లను లూజ్ లైన్‌లలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ ఆనందం, డిఈ ఆపరేషన్ బిక్షపతి, ఏడి ఈ నటరాజ్, ఏ ఈ రవళి, సబ్ ఇంజనీర్ విక్రమ్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష

**– పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**






**వరంగల్ తూర్పు 7 ఆగస్టు ప్రజాజ్యోతి :** తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష అని , తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని సికేఎం ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశువు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులచే తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీలు,బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ శిశువు పుట్టిన తప్పనిసరిగా గంటలోపు ముర్రు పాలు తాగించాలన్నారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్కానింగ్, వ్యాక్సిన్ వేసే సమయాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం బాలింతలకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు.

**ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్ :** ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పేషెంట్లకు నేరుగా అందుతున్న వైద్యం పట్ల అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వేచియుండుటకు ఏర్పాటుచేసిన బెంచీలను పరిశీలించి గర్భిణీలతో నేరుగా కుర్చీలు లేదా బెంచీలలో సౌకర్యవంతంగా ఉంటుందా అని అడిగి గర్భిణులు కోరిన మేరకు వారికి బెంచిల స్థానంలో కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షపు నీరు కారకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రి బయట పరిసరాలలో కలెక్టర్ అధికారులు వైద్యులతో పరిశీలించారు. పిచ్చి చెట్లను తొలగించాలని, డ్రైన్స్ సక్రమంగా నిర్వహించాలని, ఎలుకలు రాకుండా నాలుగు రోజుల్లోగా పూర్తి చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, వైద్యాధికారులు సత్యజిత్‌రే, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్,రాష్ట్ర పరిశీలకుడు సోమిరెడ్డి**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు మండలం జంగాల పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాసిందేవిపేట,తెలంగాణ మోడల్ స్కూల్ జవహర్ నగర్,కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం చల్వాయి పాఠశాలలను ఆగస్టు 6,7 తేదీలలో పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకుడు,ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి సందర్శించారు. ఆయా పాఠశాల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు,సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు,ప్రభుత్వ పాఠ్య పుస్తకాల జిల్లా మేనేజర్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ..పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలు అన్నింటిని క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేలా తగుచర్యలు తీసుకోవాలన్నారు.యుడైస్ ప్లస్ యందు పాఠశాల ఉచితమైన సమగ్ర సమాచారం పొందు పరచాలని,ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయబడి ఉండాలన్నారు.భవిత కేంద్రాల మైనర్ రిపేర్ పూర్తి చేయాలని వాటిలో నిర్వహించాల్సిన రికార్డులు కూడా అప్డేట్ చేసుకొని ఉండాలని, భవిత కేంద్రానికి వచ్చే దివ్యాంగవిద్యార్థులకు అందాల్సినటువంటి నాణ్యమైన విద్య అన్ని సౌకర్యాలు కల్పించాలని, దీనిపై మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం విద్యార్థులందరికీ పాఠశాల ప్రారంభం రోజే పాఠ్య పుస్తకాలు అందజేయడం జరుగిందని,ఆ వివరాలు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల ఆన్ లైన్ పోర్టల్ లో విద్యార్థి వారీగా నమోదు చేయాలని అన్నారు.పాఠశాలలో నిర్వహించాల్సిన రికార్డుల నిర్వహణలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని, మండల విద్యాశాఖ అధికారులు మీ పరిధిలోని ప్రతి పాఠశాలను తరచూ సందర్శించాలని, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్నభోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్, యుడైస్ ప్లేస్ తదితర ఆన్ లైన్ వివరాలు ప్రతిరోజు అప్డేట్ చేయాలని అన్నారు.

అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ రిసోర్స్ పర్సన్‌ల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు.మండల స్థాయిలో పాఠశాలస్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రాలలో శిక్షణ ఇవ్వాలని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్లు అరత గల వయోజనుల ద్వారా పెంచడానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల జిల్లా మేనేజర్ అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు,గ్యాదరి రమా దేవి,గుల్లపల్లి సాంబయ్య, వయోజనవిద్య జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్,జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు,ఉల్లాస్ మండల రిసోర్స్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో జనగామకు తరలిన తొర్రూరు బీజేపీ శ్రేణులు



**తొర్రూరు, ఆగస్ట్ 7 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతాపార్టీ (బీజేపీ) రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు రాష్ట్ర రథసారథి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా పర్యటన చేస్తున్న సందర్భంగా గురువారం జనగామ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసిన నేపథ్యంలో తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ , రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు తరలి వెళ్ళడం జరిగింది.స్థానిక గెస్ట్ హౌస్ వద్ద బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు రాంచందర్ రావు రాష్ట్ర అధ్యక్షుడు గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించే దిశగా కారయకర్తలను కార్యోన్ముఖులను చేస్తున్నారు అని,వారు ఏ జిల్లాకు వెళ్ళినా పెద్ద ఎత్తున ర్యాలీలు చేస్తూ స్వాగతం పలుకుతూ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి తమ సంఘీభావం తెలిపేందుకు ఆసక్తి చూపుతున్నారు అని,కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తే రాంచందర్ రావు నేతృత్వంలో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి వచ్చి కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం గా ఉన్నదని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల , వివిధ మోర్చాల మరియు బూత్ కమిటీల బాధ్యులు రంగు రాములు,కొలుపుల శంకర్,రచ్చ కుమార్, పల్లె కుమార్,ఆర్.రాజ కుమార్, విష్ణు ,సంతోష్, సందీప్, నవీన్, శివ,శ్రీనాథ్,యాకన్న, సురేష్, రవితేజ,ఛలపతి రాజ్, భాస్కర్ నాయక్, శ్రీకాంత్ , మహేష్,భషీర్, సాయి, మెండీస్ , విశాల్, రాజ్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో బీటెక్ విద్యార్థులకు స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమం



**హసన్ పర్తి, ఆగస్టు-07(ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) లో 2025-26 విద్యాసంవత్సరానికి బీటెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థుల కోసం విద్యా మండలి సూచించిన విధంగా ఏడురోజుల స్టూడెంట్ ఇండక్షన్ కార్యక్రమం (ఎస్ఐపీ) ప్రారంభమైంది. క్యాంపస్‌లోని ఐదు వేదికలపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ మనోవేత్త డాక్టర్ బారుపాటి గోపి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు భయం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసం, దృష్టి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. "భయం మన పెద్ద శత్రువు, ప్రతి రోజు కొత్త అవకాశం," అని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి మాట్లాడుతూ, "ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమకు తగిన నైపుణ్యాలను సంపాదించాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవడం అత్యవసరం," అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, డీన్ కె.వేణుమాధవ్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రాంలాల్‌ను పరామర్శ

**– జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి**



**మరిపెడ, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్ వదినమ్మ పానుగోత్ కౌసల్య (68) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందగా,ఆమే పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి, నూకల అభినవ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష్,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాసి పంగూ రవికాంత్, యూత్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్, మైనార్టీ కార్యదర్శి ఎండి అప్సర్ బంక ప్రమోద్,షేక్ అక్బర్,మెంచు అశోక్, బోడ రవి, మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి కళ్యాణ్ కుమారుని ఆశీర్వదించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రెడ్డి దంపతులు





**రాయపర్తి ఆగస్టు 7 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోతి కళ్యాణ్ కుమారుని 21వ రోజు జన్మదిన వేడుకలో గురువారం పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోతి కళ్యాణ్ కుమారుడి 21వ రోజు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , రాజరామ్మోహన్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరై, చిన్నారి చిరంజీవిని మనసారా ఆశీర్వదించి, కొత్తగా తల్లిదండ్రులైన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి , నాయకులు ఆకుల సురేందర్రావు, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచారి, సీనియర్ నాయ కులు ఉల్లింగల యాదగిరి, నరసింహమూర్తి, మండల నాయకులు, గూగులోతు యాకోబు, మాజీ ఉపసర్పంచ్ మెహమూద్, రఫీ, రియాజ్, అప్రోజు పట్టణ నాయకులు, పలువురు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

### పోచంపల్లిలో తల్లిపాల వారోత్సవాలు
### మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి

భూదాన్ పోచంపల్లి, అగస్ట్ 07 (ప్రజాజ్యోతి): బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం అని అందులో శిశువులకు అవసరమైన అన్ని పోషకాలు, విటమిన్లు, ఖనిజాలను అందిస్తుందని మండల వైద్యాధికారి




డాక్టర్ శ్రీవాణి అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగ భావనా రుషి పేట అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతను మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువులు మరియు చిన్న పిల్లల ఆరోగ్యం శ్రేయస్సును నిర్ధారించడానికి బ్రెస్ట్ ఫీడింగ్ అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జానకి, లక్ష్మణ్ బాబు,ఆశా కార్యకర్త మమత, అంగన్వాడి టీచర్ ఉమారాణి, ఆయా, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం 5వ మండల మహాసభ ను జయప్రదం చేయండి

మునగాల, ఆగస్టు 07(ప్రజాజ్యోతి): భవన నిర్మాణ కార్మిక సంఘం( సిఐటియు అనుబంధ%శీ%) 5వ మండల మహాసభను చేయపడం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు



అనుబంధ%శీ%) 5వ మండల మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీ,లు సెంట్రింగ్,రాడ్ బెండింగ్, పెయింటింగ్,ఎలక్ట్రిషన్, మార్బుల్స్,టైల్స్,మట్టి పని వారు,ఇటుక బట్టి కార్మికులు తదితర 54 రకాల వృత్తుల కార్మికులు పనిచేస్తున్నారు. సంక్షేమ బోర్డు వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో వారికి తెలియజేస్తూ కార్మికులు వారి హక్కుల కొరకు పోరాడి సాధించుకున్న చట్టాలను, నేడు కేంద్ర%శీ% లో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ వలన కార్మిక వర్గానికి ఏ విధంగా నష్టం జరుగుతున్నదో తెలియజేస్తూ కార్మికులను ఐక్యపరుస్తూ. ఆగస్ట్ 18న జరుగుతున్న మునగాల మండల 5వ మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికు లను కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ దస్తగిరి, సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు, షేక్ జాన్ పాషా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పహాడ్ లో ఈత చెట్ల ప్లాంటేషన్

తుర్కపల్లి మండలం, ఆగస్టు 07(ప్రజా జ్యోతి) తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ఈత చెట్ల ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గ్రామానికి 500 మొక్కల చొప్పున 15 వేల మొక్కలను నాటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దీపిక, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసారథి ,ఎస్సీ సెల్ జిల్లా వైస్



ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఏపీఓ ఎర్ర నారాయణ ,ఈసీ సింగమలై యశోద, పంచాయతీ కార్యదర్శి మనీ ప్రసాద్, పిఏ జ్యోతి, వెంకటేష్, హిమాం, మహేష్, కానిస్టేబుల్స్ అల్వాల సత్యనారాయణ, బాలరాజు, నరసింహులు, వెంకటేష్, బాలకృష్ణ, లక్ష్మయ్య, కృష్ణ, రాజయ్య, సద్గురు, బాలయ్య పోచమ్మ ,మల్లేష్, నారాయణ, రాములు, మంజుల, కమలమ్మ, పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

మర్రిగూడ ఆగస్టు 07 (ప్రజాజ్యోతి): చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలోని వట్టిపల్లి ఎక్స్ రోడ్ నుండి మర్రిగూడ బస్టాండ్ వరకు పద్మశాలి చేనేత సహకార సంఘం అధ్యక్షుల సంగపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ చేసి చేనేత జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు చేనేత



కార్మికులు ఐక్యతగా ఉండి కొండ లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమనికి తగిన ప్రాధాన్యతం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు సంగపు వేణుగోపాల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటు ధరలో కావాల్సినంత ఇసుక..!

### రాష్ట్రంలోనే రెండవ సాండ్ బజార్ మిర్యాలగూడ లో ఏర్పాటు
### ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత తక్కువ రేటు కు ఇసుక: మైనింగ్ శాఖ ఏం డీ భవేష్ మిశ్రా

మిర్యాలగూడ, ఆగస్టు 07,(ప్రజాజ్యోతి): ఇసుక అక్రమదందా ని అరికట్టి, అందుబాటు ధరలో కావలసినంత ఇసుక అందుబాటులో ఉంచేందుకే



సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర మైనింగ్ శాఖ ఎం డి,వైస్ చైర్మన్ భవేష్ మిశ్రా అన్నారు.గురువారం మిర్యాలగూడ పట్టణంలో ని చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాండ్ బజార్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లతో కలిసిప్రారంభించారు. చింతపల్లి ఎక్స్ రోడ్ లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ అందుబాటులో కావలసినంత ఇసుక లభ్యమయ్యేలా అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లాలోని సమీప నదులు, వాగుల నుండి నుండి లభ్యమైన ఇసుకను సాండ్ బజార్లో నిలువ చేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఇసుక అమ్మకాలను ప్రారంభించగా, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ మొదటి ట్రాక్టర్ ను లోడ్ చేసుకొని లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఇసుక అక్రమ దందా అరికట్టడంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరలో ఉంచేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయటం జరిగిం దన్నారు. టన్నుకు 1,250 రూపాయల చొప్పున కావలసినంత ఇసుక అందుబాటులోఉ ఒటుందన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంకా తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇసుక లభించే దూరాన్ని బట్టి



రవాణా ఖర్చులను అంచనా వేసి మరింత తగ్గింపు రేట్ల కు ఇసుక అందించేందుకు కృషి చేస్తామన్నారు. నిరంతర సిబ్బంది పర్యవేక్షణలో ఇసుక పక్కదారి పట్టకుండా సీసీ కెమెరాల నిఘా లో అమ్మకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారుల వెంట చెక్ పోస్టు ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లే వాహనాలను తనిఖీ చేస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం సాండ్ బజార్ ఏర్పాటు చేయటం శుభ పరిణామం అన్నారు. సాండ్ బజార్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల కృషి ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా తక్కువ ధరకు ఇసుక అందించాలన్న సంకల్పానికి అధికారులు తోడ్పాటు అందించటం అభినందనీయమన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకతోపాటు, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాల తో మాట్లాడి సిమెంట్ బస్తాకు 50 రూపాయల చొప్పున తగ్గింపు ధరలో అందించాలని కోరగా సుముకత వ్యక్తం చేశారని, ఇటికలు కూడా మార్కెట్ రేట్ కంటే ఒక రూపాయి తక్కువ కు అందించేందుకు యజమాన్యాలతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి జాకోబ్,తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,కె.హరిబాబు,మైనింగ్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మా ఇంటి ఆడపడుచు వచ్చినంత సంబరమైతాంది...!

### జిల్లా కలెక్టర్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే బిఎల్ అర్

మిర్యాలగూడ, ఆగస్టు 07,(ప్రజాజ్యోతి): రాఖీ సందర్భంగా ఇంటి ఆడపడుచు రక్షాబంధన్ కడితే... అంతా శుభమే జరుగుతుంది అనేది అనాదిగా వస్తున్న



సంప్రదాయం..అదేవిధంగా మిర్యాలగూడ అభివృద్ధి లో అడగగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కూడా మిర్యాలగూడకు ఇంటి ఆడపడుచు లాంటిదని... దంపతులుగా వచ్చిన వారిని గౌరవించుకోవటం మన సంప్రదాయం అంటూ గురువారం మిర్యాలగూడ పట్టణంలో సాండ్ బజార్ ప్రారంభోత్సవం సందర్భంగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, వారి భర్త మైనింగ్ శాఖ ఎండి భవేష్ మిశ్రా లను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధి సంబంధించిన ఏ అంశమైనా వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు కలెక్టర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు ఏరియా ఆసుపత్రికి అదనపు సౌకర్యాలు కల్పించడం, వంద పడకల నూతన భవనాన్ని 200 పడకలగా అఫ్ గ్రేడ్ చేయటం తోపాటు పేదలకు ముఖ్యంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి తీసుకురావడం కోసం చెప్పగానే రాష్ట్రంలోనే రెండవ శాండ్ బజార్ మిర్యాలగూడలో ఏర్పాటు



చేయటం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా మిర్యాలగూడ అభివృద్ధిలో తమ సహకారం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు నిరంతరం పరితపిస్తుంటారని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయటంలో వారితో కలిసి పని చేయటం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా సోదరుడు సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ విధి నిర్వహణ పట్ల చూపిస్తున్న శ్రద్ధను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్నాయా?

### రోగులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్
### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### త్వరితగతిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి
### తుంగతుర్తి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తుంగతుర్తి, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మంచిగా అందుతున్నాయా..? డాక్టర్లు సమయానికి వస్తున్నారా? అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ రోగులను అడిగి తెలుసుకున్నారు.గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసి ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్, తదితర విభాగాలను తనిఖీ చేయడంతో పాటు రోగులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం





ఆస్పత్రి ఆవరణలో మొక్క నాటి నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆస్పత్రిలోని హాజరు పట్టికను తెప్పించుకొని ప్రతిరోజు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు ఎంతమంది వస్తున్నారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉ ంచుకోవాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉండాలని తగిన ప్రణాళికను రూపొందించుకోవాలని సంబంధిత డాక్టర్లకు సూచించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందుల ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం వైద్య సేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులకు తేనున్నట్లు తెలిపారు.కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్,వెంకటేశ్వర్లు, ఆస్పత్రి సూపర్ రీడెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చదువుతోనే ఎదుగుతాం..

- విద్యార్థులు తెలుగు ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించాలి
- భవిష్యత్తులో ఏమి కావాలో పాఠశాలలోనే నిర్ణయించుకోవాలి
- వ్యక్తులు చేసే వృత్తి ద్వారా సమాజంలో గుర్తింపు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- తుంగతుర్తి కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్

తుంగతుర్తి, ఆగస్టు 7,(ప్రజా జ్యోతి): విద్యార్థులు చదువుతూనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, ప్రతి సబ్జెక్టు ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకాంక్షించారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. స్కూల్ పరిసరాల్లోని వసతి గదులు, భోజనాల గది, కంప్యూటర్ ల్యాబ్,తరగతి గదులతోపాటు పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో పలు సబ్జెక్టులకు సంబంధించిన పాఠాలను వారితో చదివించి వారి చదువు సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. రోజువారి భోజనం రుచికరంగా అందిస్తున్నారా ? లేదా? అని విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి జీవితంలో రాణించాలన్నారు. విద్య ప్రాముఖ్యతను, పాఠశాల స్థాయి నుండి కష్టపడి ఇష్టంతో చదవాలని అన్నారు. తెలుగు ఇంగ్లీష్ భాషల పై పట్టు సాధించాలని



వ్యక్తులు చేసే వృత్తి ద్వారా సమాజంలో గుర్తింపు పొందుతారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తును రూపొందించడానికి సూచించారు. బోధనా పద్ధతులు,భాషా నైపుణ్యాలను పొందడంలో విద్యార్థుల పురోగతి సాధించాలని,విద్యార్థులు క్రమంగా మెరుగుపడుతున్నప్పటికీ, నెమ్మదిగా నేర్చుకునేవారికి అర్థం అయ్యేలా బోధించేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేయాలని, వారి ప్రాథమిక జ్ఞానాన్ని బలోపేతం చేయడానికి,వారి అభ్యాస ఫలితాలను పెంచడానికి అదనపు తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ ఉ పాధ్యాయులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, ఎంఈఓ బోయిన్ లింగయ్య, పాఠశాల ఎస్ఓ కల్పన, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ వర్సిటీ తెలుగు విభాగంలో సి బాలామణికి డాక్టరేట్ ప్రధానం



**సిరికొండ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ యూనివర్సిటీ తెలుగు విభాగం పరిశోధక విద్యార్థి సి. బాలామణి డాక్టర్ సిహెచ్ లక్ష్మణ చక్రవర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో ప్రిపరేషన్" ముదిగొండ వీరభద్రయ్య సాహిత్య విమర్శ- సమగ్ర పరిశీలన." అనే అంశంపై పరిశోధన జరిపారు. గురువారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినర్ గా హైదరాబాదు కేంద్రయ యూనివర్సిటీ ఆచార్య వారిజారాణి గారు హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంధాన్ని సమగ్రంగా అమూల్యాంకనం చేసి సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్డీ డిగ్రీ ప్రధానానికి ఆమోదం తెలిపారు. అనంతరం పరిశోధకురాలు బాలామణిని అభినందించారు. ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు తెలుగు విభాగాధిపతి ఆర్డిస్ డిన్ ఆచార్య కే లావణ్య. ఆచార్య పీ కనకయ్య గారు. డాక్టర్ అబ్దుల్ కవి గారు ప్రొఫెసర్ మూసా ఖురేషి డాక్టర్ రమణా చారి గారు డాక్టర్ సమత గారు కాంటాక్ట్ అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థిని విద్యార్థులు హాజరైనారు. ఈ పరిశోధనకు సహకరించిన తన భర్త కు కుటుంబ సభ్యులకు సి. బాలామణి కృతజ్ఞతలు తెలిపారు.

## సిరికొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ



**సిరికొండ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల తాసిల్దార్ తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం నిజామాబాద్ ఆర్డిఓ రాజేంద్ర కుమార్ కస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలను సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ..జూన్ 3వ తేదీ నుండి 20 వరకు అప్లికేషన్లు తీసుకోవడం జరిగిందని ఇందులో వచ్చిన అప్లికేషన్లను పరిశీలన చేసి వాటికి నోటీసులు జారీ చేసి ఎంక్వయిరీ చేస్తున్నామని అన్నారు. తహసిల్దార్ లాగిన్ లో ఉన్నటువంటి వాటిని తహసిల్దార్ వెరిఫికేషన్ చేసి అప్రూవల్ చేస్తున్నామని, ఏవైనా ఆర్డిఓ లాగిన్ లో ఉంటే వాటిని కూడా అప్రూవల్ చేస్తున్నామని కొన్నింటిని కలెక్టర్ లాగిన్ కి కూడా పంపించి అప్రూవల్ చేయిస్తున్నామని తెలిపారు. ఏవైనా రిజెక్ట్ అయినా అప్లికేషన్లకు గల కారణాలను నోట్ చేసి తెలుపుతున్నామని అన్నారు. సిరికొండ మండల కేంద్రానికి ప్రోగ్రెస్ ను పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, ఆర్ ఐ లుగంగా రాజా%శీ%, నాగన్న సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ఎడపల్లి ఆగస్ట్ 07(ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను గురువారం ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందుగా పులి శ్రీనివాస్ రావు మండలంలోని బాపునగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పులి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఎడపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరెంటి లింగం, జైతపూర్ సహకార సంఘం అధ్యక్షులు బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ, బొబ్బిలి శ్రీనివాస్, తూట్ కూర రవీందర్ రెడ్డి, గాంధారి హనుమంత్ రెడ్డి,కొంద్ర సంజయ్, నీరడి రవికుమార్, ఎంబ మోహన్, జయవర్ధన్ గౌడ్, బంజ కామప్ప, మైదం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తిచేయాలి

### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 7. (ప్రజాజ్యోతి)** గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని రాజా నగర్ కాలనీలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా బెస్ట్ మెట్ వరకు నిర్మాణం పూర్తయినదానికి బిల్లులు మంజూరు అయ్యాయా?ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారును అడిగి ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇసుక, మొరం అందజేస్తదని రవాణా ఖర్చులు పెట్టుకొని వాటిని తీసుకుని వచ్చి నాణ్యతగా ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇంటి వివిధ స్టేజీలను బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక,మొరం, ఇతర నిర్మాణ సాగుమాగ్రికి ఎలాంటి సమస్య తలెత్తకుండా రెగ్యులర్గా పర్యవేక్షించాలని హౌసింగ్ పీడీ విజయ్ పాల్ రెడ్డి,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిలను ఆదేశించారు. మార్కౌట్ చేసి నిర్మాణం ప్రారంభమైన అన్ని ఇందిరమ్మ ఇంట్లో వేగంగా నిర్మాణం పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం



**సదాశివనగర్ ఆగస్టు 7 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం తల్లిదండ్రులతో అధ్యపకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల మార్కుల వివరాలు మరియు హాజరు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించడానికి అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారం ఎంతో ముఖ్యమైనదని కావున విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపించే విధంగా కృషి చేయాలని తల్లిదండ్రులకు తెలిపారు. కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ఫిజిక్స్ వాలా ఆన్లైన్ డిజిటల్ తరగతులు మరియు ప్రయోగశాలలను నిర్వహిస్తున్న విధానాన్ని చూసి తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు. అనంతరం కళాశాల ఆవరణలో తల్లిదండ్రులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భూమయ్య, పెంటయ్య, దీప, సోను భాయ్, లలిత తదితరులు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు..





# రైతుల పాలిట ఆరాధ్యుడు దివంగత వైఎస్సార్

### – గుత్ప నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి





**ఆర్మూర్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి)** నందిపేట్ మండలం ఉమ్మెడ శివారులో వద్ద గోదావరి నది ఒడ్డున ఉన్న అర్గుల్ రాజారం'గుత్ప'ఎత్తిపోతల పథకం ద్వారా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి,గోదావరి నీటిని విడుదల చేయడం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి లో నీరు 40 టీఎంసీ లు ఉంది ఎత్తిపోతల ద్వారా 3 టీఎంసీల నీరు అవసరం ఉంది దానికి అనుగుణంగా నీరు విడుదల ఉంటుంది అని మొత్తం 38 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని అందులో 35 వేల ఎకరాలు ఆర్మూర్ నియోజకవర్గం 3 వేల ఎకరాలు బాల్కొండ నియోజకవర్గం రైతులకు సాగునీరు అందిస్తున్నామని,గుత్ప లిఫ్ట్తో చెరువుల్లోకి నీరు చేరి, భూగర్భ జలమట్టం పెరిగి బోర్లు నిండుగా పోస్తున్నాయి. పథకం పరిధిలోని చివరి ఆయకట్టు వరకూ సరిపడా నీరు అందుతుందనినందిపేట్, మాక్లూర్, వేల్పూర్, ఆర్మూర్, బాల్కొండ మండలాల్లోని 38,792 ఎకరాల ఆయకట్టు ఉన్నదిగుత్ప ఎత్తిపోతల పథకంతోపాటు నందిపేట్ మండలంలో 9 మినీ ఎత్తిపోతల పథకాలు నడుస్తున్నాయి. వాటన్నింటినీ కలుపుకొని నందిపేట్ మండలంలో సుమారు 30వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి. ఇందులో 70 శాతానికి పైగా వరి సాగవుతున్నది. సోయా, మక్కజొన్న, కూరగాయలు మిగతా విస్తీర్ణంలో సాగవుతున్నాయి.ఆయకట్టు అంతటికీ నీటిని అందిస్తాం ఆయకట్టు పరిధిలోని పంటలకు సరపడా సాగునీరు అందుతున్నది. రైతులు తొందరపడొద్దు. నీటికోసం పోటీ పడకుండా ఆయకట్టు అంతటికీ వంతుల వారీగా అందిస్తాం.అందుకు సంబంధించి ఉన్నతాధికారులు సిద్ధం చేసిన ప్రణాళికలను అనుసరిస్తూ నీటిని వదులుతున్నాం. రైతులు సంయమనంతో నీటిని సద్వినియోగం చేసుకోవాలి.అన్నారు.నాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి,చేపట్టిన గుత్ప ఎత్తిపోతల ప్రాజెక్టు రైతులకు దీర్ఘకాలికంగా మేలు చేస్తుందని అలాంటి నాయకుడు పేరు చిరస్మరణీయమైతుందని అలాగే నాయకులు ఉంటారు. పోతారు వారు చేపట్టిన పనులు గుర్తు ఉంటాయని ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాగే పనులు చేయాలని లక్కంపల్లిలో ఉన్న సెజ్ లో 20వేల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని నాయకులు ప్రతిపక్షం కానీ ప్రజలు కాదని ప్రజల సొమ్ము ప్రజలకు ఇవ్వాలని దయచేసి ముఖ్యమంత్రి నాయకులపై ప్రేమ లేకున్నా ప్రజలపై జాలి చూపించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న విట్టల్ రావు,బిజెపి మండల అధ్యక్షుడు పటేల్ రాజు,భూతం సాయి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సోయపంటకు తెగుళ్లు వస్తే ఇలా చేయండి

### – వ్యవసాయ అధికారి



**ఆర్మూర్, ఆగస్టు 7 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలంలోని పెర్కిట్ గ్రామం లో సోయచిక్కుడు పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ,మాట్లాడుతూ సోయచిక్కుడులో వేరుకుళ్లు సోకడం గమనించినట్లయితే నివారణకు వర్షాలు తగ్గిన తర్వాత 3గ్రా.కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళు తడిచే విధంగా పోయాలి,పొగాకు లద్దె పురుగు ఆశించడం గమనించినట్లయితే నివారణకు 1మీ.లీ నోవాల్యురాన్ లేదా 0.3 మి.లీ క్లోరాంట్రనిలిప్రోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏఈవో లు రోచన,అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా కోటలో బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన తూంపల్లి విద్యార్థినిలు



**సిరికొండ ఆగస్టు 7( ప్రజా జ్యోతి)** క్రీడా కోటలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన తూంపల్లి విద్యార్థినిలు సిరికొండ మండలం తూంపల్లి ఉన్నంత పాఠశాల కు చెందిన పల్లె శివాని, పులింటి విశాల్య బుధవారం ప్రకటించిన ఫలితాల్లో త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైనట్లు పిడి నాగేష్ తెలిపారు. ఎంఈఓ పి రాములు ఇన్చార్జి హెడ్మాస్టర్ మనోహర్ ఉపాధ్యాయులు సన్మానించారు. జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి ప్రధాన కార్యదర్శి ఎస్ రమణ వీడీసీ సభ్యులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలి




**కమ్మర్ పల్లి, ఆగస్టు 07 ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఎంపీడీవో రాజా శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పలు సూచనలు చేశారు, ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు,లబ్ధిదారులు త్వరలో ఇండ్లలోకి వెళ్లాలనీ, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు, ఇండ్ల నిర్మాణంలో ఏలాంటి లోపాలు ఉండకూడదని, నాణ్యతతో పాటు సమయపాలన పాటించాలని ఎంపీడీవో స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు హెూమిస్టే డ్ ప్లాంట్ పంపిణీ



**కమ్మర్పల్లి ఆగస్టు 07, ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వనమోత్సవం సందర్భంగా హెూమిస్టడ్ ప్లాట్స్ డిస్ట్రిబ్యూట్ ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ప్రహ్లాదకర వాతావరణం సృష్టించేందుకు, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలను మహిళలకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది ప్రజా ప్రతినిధులు డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన స్టేట్ అబ్జర్వర్



**సదాశివనగర్ ఆగస్టు 7 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను గురువారం స్టేట్ అబ్జర్వర్ ఏ. ఉషారాణి సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రార్థనా సమయములో విద్యార్థులు చూపిన ప్రతిభను అభినందించారు. తరగతి గదిలో జరుగుతున్న బోధన అభ్యసన ప్రక్రియను పరిశీలించారు. ఆకాడమీ ద్వారా ఎంతమంది విద్యార్థులు తమ అభ్యాసన కొనసాగిస్తున్నారు అది ఏవిధంగా పిల్లలకు ఉపయోగకరంగా ఉందో తెలుసుకున్నరు. మరియు ఒకేషనల్ ల్యాబ్ లను పరిశీలించి ఒకేషనల్ కోర్సు ద్వారా ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులు వివిధ రంగాలలో స్థిరపడ్డారో తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడానికి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాబ్లెవాగ్రే కంపెనీ యాజమాన్యం కార్మికులకు చేతినిండా పనికల్పించాలి

### – కార్మికులకు పని కల్పింకకుండా నిర్లక్ష్యం చేస్తున్న సాబ్లెవాగ్రే కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### – ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్



**సిరికొండ ఆగస్టు 7( ప్రజా జ్యోతి)** సాబ్లెవాగ్రే కంపెనీ యాజమాన్యం కార్మికులకుచేతినిండాపనికల్పించకుండా మొండివైఖరిఅవలంబిస్తున్నదని,కార్మికులకు పని కల్పింకకుండా నిర్లక్ష్య వైఖరిఅవలంబిస్తున్న సాబ్లెవాగ్రే కంపెనీయాజమాన్యంపై లేబర్ఆఫిసర్ చర్యలు తీసుకోవాలని. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్. రమేష్ డిమాండ్ చేశారు.గురువారం కార్మికులు, టేకేధార్ లు ఎదురకొంటున్న సమస్యలపై సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ లో గల కంపెనీ లో సాబ్లెవాగ్రే కంపెనీ మేనేజర్ రాందాస్ కు డిమాండ్స్ కూడిన మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడుతు.. సాబ్లెవాగ్రే కంపెనీ పని దినాలను తగ్గించి కార్మికులకు పని లేకుండా చేసి బ్రతకలేని స్థితికి నెట్టబడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నెలలో తొమ్మిది నుంచి పది రోజులు కల్పిస్తూ మిగతా రోజులను పని లేకపోవడం వల్ల అన్నము రామచంద్రా అనాల్సిన దుస్థితి నెలకొన్నది అన్నారు. కార్మికులంతా అర్ధాకలితో సతమతమవుతున్నారు. కంపెనీలో ఇక్కడ పని లేక, బయట పని చేయలేక కార్మికుల కుటుంబాలు నడవలేని స్థితికి నెట్టబడిందన్నారు. పని దినాలు లేకపోవడంతో పాటు తంబాకు తప్ప ఇవ్వడం, నాసిరకమైన ఆకును ఇవ్వడం వల్ల కార్మికులు నిలువుదోపిడికి గురైతున్నారన్నారు. టేకదారులకు సైతం పని ఎక్కువ లేకపోవడం వల్ల వారికి ఇబ్బందికరంగా ఉందన్నారు. కారాNనాలు నడిపించలేక మానుకోలేక సతమత మతం అవుతున్నారన్నారు. లేబర్ అధికారులు ఆజమాయిస్ చేస్తూ కంపెనీలలో కార్మికుల పక్షాన ఆలోచించి పని చేయాల్సింది పోయి. సమస్యగా తీవ్రంగా ఉన్న మొద్దు నిద్రలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. లేబర్ అధికారుల నిర్లక్ష్యం వల్ల సమస్య పరిష్కారం కాకపోగా మరింత జటిలమైతుందన్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి కంపెనీలపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సాబ్లెవాగ్రే కంపెనీ యజమాన్యం వైఖరిలో మార్పు రాకుంటే, సమస్య పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే కార్మికులతో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజేశ్వర్, ఎం. అనిస్, సహాయ కార్యదర్శి వి. సత్తేవ్వ, టేకేధార్ లు పాం.గంగాధర్, నర్సింగ్, రమేష్, దాస్,మనోహర్, ప్రకాష్, నర్సయ్య, దామోదర్,రజిని తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులంలో వైద్య సేవలు



**భిక్కనూరు ఆగస్ట్ 7 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండల కేంద్రంలోని సిద్ధ రామేశ్వర నగర్ పరిధిలో గల తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం జరిపారు.ఇందులో భాగంగా 20 మంది అనుమానిత పిల్లలను పరీక్షలు చేశారు.వీరిలో ఐదు మందికి మలేరియా ,డెంగ్యూ ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు.అందరికీ నెగటివ్ వచ్చిందని, ముగ్గురు పిల్లలు జ్వరము, గొంతు నొప్పి, నలుగురు చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి మందులను ఇచ్చారు.విద్యార్థులకు పరిశుభ్రతను గురించిన అవగాహనను కల్పిస్తూ, చేతుల పరిశుభ్రతను గురించి వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా విద్యార్థులు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.భోజన సమయంలో పరిశుభ్రత అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ సాధన, వైద్య విస్తరణాధికారి వెంకటరమణ వసతి గృహంలోని ప్రతి ఒక్క గదిని మరియు పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు.పరిసరాలలో నీటి గుంతలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి రాజమణి, ఏఎన్ఎం యాదమ్మ, రాధిక ,ఆశా కార్యకర్త నీలిమ, వైస్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య పరిరక్షణ అధికారి రాజు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపు పై
# సిద్దిపేట టాస్కోర్స్ పోలీసుల కొరడా

– అక్రమంగా డంపు చేసిన 100 టన్నుల ఇసుకను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూరు పోలీసులు



**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 7** చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ అనంతసాగర్ గ్రామ శివారు టీ టైం వెనుక భాగాన చెరుకు కనకయ్య, తోటపల్లి స్వామి, తోటపల్లి రాజు, కలసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు తేదీ: 06-07-2025 నాడు సాయంత్రం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూర్ పోలీసులు వెళ్లి ఇసుక డంపును ఎస్ఐ సైఫ్ అలీ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే లిసిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలన్నారు సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు

# నాచారం దేవస్థాన పాలకమండలి సభ్యుల నియామకం

– సభ్యులుగా కూచారం సంతోష్, నాయకం శ్రీనివాస్



**ప్రజా జ్యోతి వర్గల్ ఆగస్టు 7:** తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం ఆధ్యాత్మికమైన పుణ్యక్షేత్రం శ్రీ నాచగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి మెంబర్లుగా కూచారం సంతోష్, నాయకం శ్రీనివాస్ ను నియమితులయ్యారు. స్వామి వారి భక్తులకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తులకు సేవ చేసుకునే అరుదైన అవకాశాన్ని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రసాదించడం పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తుల సౌకర్యార్థం తీసుకోవలసిన చర్యలు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## జాతీయ మహా సభలో పాల్గొన్న బీసీ
# సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి




**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 8** అఖిలభారత ఓబీసీ పదవ జాతీయ మహాసభలు ఈ సంవత్సరం గోవా రాష్ట్రంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా నాయకులు, మెదక్ జిల్లా బీసీ నాయకులు, పెద్ద మొత్తంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గోవా రాష్ట్రానికి బయలుదేరి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర అధికార ప్రతినిధి రాంచందర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం, అధ్యక్షులు నోముల శ్రీకాంత్,పల్లే అనిల్ కుమార్, పోచమ్మల గణేష్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు, మల్లికార్జున్ గౌడ్ సుజాత, తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాలుగు నెలలుగా మిషన్ భగీరథ కార్మికుల జీతాల్లేవ్





**రాయికోడ్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** పంపాడ్ పంప్ హౌస్ మిషన్ భగీరథ కార్మికులు తమ వేతనాలు సకాలంలో అందజేయాలని కోరుతూ మండల ప్రత్యేక అధికారి జగదీష్ కు మరియు ఎంపీడీవో షరీఫ్ గారికి వినతి పత్రం సమర్పించారు. నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కుటుంబ పోషణ భారంగా మారిందని కార్మికులు వాపోయారు. తమకు రావాల్సిన వేతనాలు సకాలంలో అందడం లేదని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ, వారు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పై అధికారులు నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలను సకాలంలో చెల్లించేలా, పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు.

# పరిశ్రమలు స్థాపించారు స్థానికులకు ఉపాధి కల్పించరు

– టిజిఐఐసి పారిశ్రామిక వాడల్లో ఏళ్లు గడుస్తున్న ఖాళీగా ఉన్న భూములు
– కొన్ని పరిశ్రమలు పూర్తయితే మరికొన్ని పరిశ్రమలు నిర్మాణం పరిస్థితుల్లో నిలిచిపోయాయి
– టిజిఐఐసి అధికారుల అంచన మేరకు మూడు సంవత్సరాల్లోపు పరిశ్రమలు కేటాయించాలి




**మనోహరాబాద్, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి)** పరిశ్రమలు స్థాపించారు స్థానికులకు ఉపాధి కల్పించాలని టి జి ఐ ఐ సి పారిశ్రమ అధికారులు పారిశ్రామికవేతలకు భూములు కేటాయించి ఏండ్లు గడుస్తున్న భూములు మాత్రం నిరుపయోగంగానే ఉంచారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ పారిశ్రామికవాడలో కొన్ని పరిశ్రమలు స్థాపించారు. మరికొన్ని పరిశ్రమలు నిర్మాణం మధ్యలో నిలిపివేశారు. మరికొన్ని భూములు నురుపయోగంగా ఉండటంతో పరిశ్రమలు స్థాపించక స్థానికులకు ఉపాధి కల్పించక కొండాపూర్, టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో పరిశ్రమలు స్థాపించని యజమాన్యాలకు ఐల అధికారులు ఎలాంటి పనిష్మెంట్ ఇస్తారు. అది వారికే తెలుసని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ జి ఐ ఐ సి అధికారులు భూములు కేటాయించి రోడ్లు వేయించారు. వీటితోపాటు విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేశారు. అయినా ఇతర రాష్ట్రాల వారిని పరిశ్రమలలో పని కోసం ఏర్పాటు చేసుకుంటున్నారు తప్ప స్థానికులకు ఉపాధి ఇవ్వడం లేదని గ్రామ యువకులు ఇటు పరిశ్రమ యజమాన్యాలపై అటు ఐలధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న భూములను పై చర్యలు చేపట్టి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని అలాగే స్థానికులకు ఉపాధి కల్పించాలని పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన
# మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు



**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** ఇటీవల అనారోగ్యానికి గురైన బాధిత కుటుంబాలను గురువారం మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి కుటుంబాలను పరామర్శించారు కొర్విపల్లి గ్రామంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తిగల రామచంద్రం అనారోగ్యానికి గురికాగా ఆయన కుటుంబాన్ని కి వెళ్లి పరామర్శించారు అలాగే జంగరాయి గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం నెల్లూరు, చిన్న శంకరం పేట కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న రమేష్ గౌడ్, అనారోగ్యానికి గురికాగా మీరు కుటుంబాలకు వెళ్లి పరమాశించి మీ కుటుంబాలకు అండగా ఉంటానని ధైర్యం తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, ఆవుల గోపాల్ రెడ్డి యాదవరావు, పుల్లారావు, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన రేషన్ కార్డులను పంపిణీ

– జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్నశంకరంపేట( ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా 9964 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా చిన్నశంకరంపేట మండలానికి 840 రేషన్ కార్డులు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలలోని రైతు వేదికలలలో జరిగిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహితో కలిసి కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతోపాటు అరులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని నిరుపేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా కొంత మంది రేషన్ కార్డు లేని వారు ఉన్నారని వారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకుంటే వారికి రేషన్ కార్డులు అందే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఒక ప్రామాణికమని ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, డీఎస్ఓ శ్రీనివాసరావు,తాసిల్దార్ మాలతి, డిప్యూటీ తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ ఐ. రాజు మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి సాగు, రవాణా చేస్తే
# ప్రభుత్వ పథకాలు కట్: ఎస్సై మహేష్




**సిర్గాపూర్ ఆగస్టు 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై మహేష్ గురువారం నాడు సిర్గాపూర్ మండల పరిధిలోని వంగ్దాల్ గ్రామ శివారులోని పత్తి చేనులో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ....మండల కేంద్రం, పరిధిలోని ప్రజలకు ముఖ్య గమనిక ఎవరైనా గంజాయి సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరన్నా అమ్మిన కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతోంది మరియు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు కూడా కట్ చేయ్యబడుతాయి రైతు బంధు, కరెంట్ కనెక్షన్, పంట బీమా అన్ని రకాల ప్రభుత్వ పతకాలు నిలిపివేయ్యబడుతాయి, జైల్ కు వెళ్తారు. జైలుకు వెళ్లిన వచ్చిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచబడుతుంది. పత్తి చేనులో గానీ, కంది చేనులో గానీ అంతర్ పంటగా వేసిన తెలుస్తోంది, కావున ఎవరికన్నా ఇన్ఫర్మేషన్ తెలిస్తే సిర్గాపూర్ పోలీస్ వారికి నెంబర్ 87126 56759 నంబర్ కు సమాచారం తెలుపవలెను. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై మహేష్ అన్నారు.

## ఆయిల్ పామ్ ఒక్కసారి
# పెట్టుబడితో 30 ఏళ్ళవరకు ఆదాయం

– మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ





**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 07** వెల్దుర్తి మండలం లో నీ మానేపల్లి గ్రామంలో రైతు సిద్ది రమేష్ వసాయ క్షేత్రంలో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటరు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతుకు ఎక్కువ పంట ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట కోసం ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఝాన్సీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగుకు సబ్సిడీ అందిస్తున్నారని,కోతులు ఈ పంటకు ఎలాంటి హాని చేయవని,చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని,30 ఏళ్ల వరకు ఆదాయం లభిస్తుందని, బై బ్యాక్ పద్ధతి లో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం వల్ల పంట కొనుగోలు కు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకొని కూడా ఆదాయం పొందవచ్చని,ఆయిల్ పామ్ సాగు చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం కు 100% సబ్సిడీ కాగా బీసీలకు 90%, ఇతరులకు 80% రాయితీ లభిస్తుందన్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం రైతుకు పొందవచ్చని,కావున మండలంలోని ఆసక్తిగల రైతులు మరిన్ని విషయాల కోసం వ్యవసాయ సిబంది మరియు ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ నిషాంత్ నీ సంప్రదించాలని ఈ సందర్భంగా ఆమె తెలిపార .ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్, నిషాంత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బొంతపల్లి ఆలయం అభివృద్ధి సంపూర్ణ సహకారం

– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
– నూతన రాజగోపురం నిర్మాణ పనులకు శంకుస్థాపన
– 142 అడుగులు.. 9 అంతస్తులు.. 8 కోట్ల నలభై లక్షలు ఎత్తుకు భారీ రాజగోపురం నిర్మాణం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పేరొందిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. దేవాలయం ఆవరణలో 8 కోట్ల 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 142 అడుగుల పొడవుతో 9 అంతస్తులతో నిర్మించ తలపెట్టిన రాజ గోపురం పనులకు గురువారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఘనమైన చరిత్ర కలిగిన బొంతపల్లి దేవస్థానం అభివృద్ధికి గత దశాబ్దికాలంగా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఆలయంలో రాజప్రకారంతోపాటు మూడు రాజగోపాలాలు సైతం నిర్మించడం జరిగిందని తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో భవిష్యత్తు తరాలకు ఆలయ ప్రాశస్తిని తెలియజేసేలా రాజ గోపురం నిర్మించబోతున్నట్లు తెలిపారు.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజగోపురం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,మాజీ చైర్మన్ భద్రప్ప, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రక్షా బంధన్




**సిర్గాపూర్ ఆగస్టు 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిష్కత్ ఉన్నత పాఠశాలలో గురువారం రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ యొక్క విశిష్టతను పిల్లలకు వివరించి, పాఠశాలలో బాల,బాలికలు అందరూ సోదర, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి చదువుకోవాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని హితబోధ చేశారు. అనంతరం బాలికలతో అందరూ బాలురకు రక్షా ధారణ చేయించీ, మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఎంఈవో నాగారం శ్రీనివాస్, లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం నిహారిక, నిర్మల, మహేందర్, మధుకర్ రెడ్డి, లక్ష్మీ, శ్రీరామ్, నాగభూషణం, రాంచందర్, సచిన్, గురునాథ్, సంతోష్ కుమార్ పీడీ ,ఓంనాథ్, మారుతి, సీఆర్పి శివ కుమార్ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని
# సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్నశంకరంపేట( ప్రజా జ్యోతి)** చిన్న శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని ఉద్యోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు ఆరోగ్య కేంద్రంలో మందుల స్టోర్, రోగుల గదులను పేషెంట్లను అందుతున్న సేవలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి సింధు సిహెచ్ఓ యాదగిరిరావు, ఆర్డిఓ రమాదేవి సివిల్ సప్లై అధికారులు నిత్యానందం తాసిల్దార్ మాలతి తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 07** తెలంగాణలో నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని స్థానిక స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం వన మహోత్సవం కార్య క్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని, వనాలు వర్షాలకు దోహదం చేస్తాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, చార్లెస్, నవనీత, అమూల్య, సునీత, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి, వాణిశ్రీ, విజయ్ మోహన్ రాజ్,రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు కాలనీ భూమిపై కన్నేసిన కబ్జా రాయుళ్లు

– ఖాజీపల్లిలో 181 సర్వే నంబర్
240 గజాల భూమిపై ఆక్రమణ పర్వం



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు (ఆగస్ట్07)** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ఖాజీపల్లి గ్రామ శివారులో జర్నలిస్టుల కోసం కేటాయించిన భూమిపై కబ్జా మాఫియా కన్నేసింది. సర్వే నంబర్ 181లోని సుమారు 240 గజాల ఖాళీ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడభూమి గజానికి రూ.30వేల నుంచి రూ.50వేల వరకు విలువ పలుకుతున్నది. కొందరు ముఠాగా ఏర్పడి ప్రభుత్వ కాలు స్థలాల్లో రాత్రికి రాత్రే రేకుల ఇళ్లను నిర్మించి అమాయక ప్రజలకు అంటగడుతున్నారు వీరికి స్థానిక రాజకీయ నాయకుల మద్దతు ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ కబ్జాలను నియంత్రించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## దేశం అభివృద్ధి చెందాలంటే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

మాజీ అమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



ఢిల్లీలో సామూహిక నిరసన కార్యక్రమాలో పాల్గొన్న మాజీ అమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

**షాద్ నగర్ ఆగస్టు 07(ప్రజాజ్యోతి) :** రెండవ రోజు ఢిల్లీలో 42శాతం బిసిరిజర్వేషన్లకై సామూహిక నిరసనలో భాగంగా గురువారం మాజీ అమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైద్దుల్లా కొత్వాల్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ అమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుంటే దేశ అభివృద్ధి సాధ్యం కాదు అని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీపడదని, కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకే ఈ పోరాటం అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం బీసీలకు న్యాయమైన 42 శాతం కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, బీసీల హక్కులు రావాల్సిందే అని తెలియ జేశారు.బీసీ రిజర్వేషన్ల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాలు పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం బిజెపి మెడలు వంచైనా సరే తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఓబేదుల్లా కొత్వాల్ ,నాగర్ కర్నూల్ మాజీ జెడ్పిటిసి కొండా మణిమా నాగేష్ ,షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది వీడ్కోలు సన్మాన కార్యక్రమం

– వీడ్కోలు సభలో పాల్గొన్న అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు,ఏసిపి కాశిరెడ్డి,ఇన్స్పెక్టర్ మహేష్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న సిబ్బందికి వనస్థలిపురం సహారా రోడ్డు లోని ఎం, ఈ రెడ్డి గార్డెన్‌లో బుధవారం వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బదిలీపై వెళు న్న వనస్థలిపురం పోలీస్ స్టేషన్ సిబ్బందికి వారు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో రిస్కుతో కూడుకున్నదని,కుటుంబ సభ్యులను సైతం ప్రక్కన పెట్టి విధులు నిర్వర్తించవలసిన పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ప్రజా రక్షణే పరమావధిగా పనిచేస్తూ సమాజంలో చోటు చేసుకుంటున్న దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి నేరాలను అరికట్టడంలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలు హాయిగా గుండెపై చేయి వేసుకొని నిద్రిస్తున్నారంటే అందుకు పోలీసులు కారణం అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. పోలీసు శాఖలో బదిలీల ప్రక్రియ సర్వసాధారణమని, పోలీసు శాఖలో క్రమశిక్షణ సమర్థవంతమైన పనితీరు కోసం బదిలీల ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, దీని వలన పోలీసు శాఖ మరింత బలోపేతం అవుతుందన్నారు. పోలీసులను ఒక చోటు నుండి మరొక చోటికి బదిలీ చేయడం వలన పోలీసు సిబ్బంది కొత్త అనుభవాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చట్టం ముందు అందరూ సమానమైన అని,చట్టం ఎవరికి చుట్టం కాదని పోలీసు సిబ్బంది ఎక్కడ విధులు నిర్వర్తించిన చట్టానికి లోబడి పేద ధనిక అనే భేదం లేకుండా శాంతి భద్రతల రక్షణకు కృషి చేయాలన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తే పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. విధి నిర్వహణలో తెగింపు ప్రదర్శించి నేరస్తులను పట్టుకున్న పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎస్సైలు గిరీష్ కుమార్, అనిల్, వినాయక్, గౌతమ్,సఫ్ జానీ, నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశంలో కొమిరిశెట్టి సాయి బబా



**శేరిలింగంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** గురువారం నాడు నంది నగర్‌లోని కేటీఆర్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించిన శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల సమావేశంలో కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కృషి చేయాలని ఈ సమావేశం ద్వారా కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఎస్‌యు డబుల్ సర్ఫేస్ ఫోటో తెరఫీ యూనిట్స్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్, ఆగస్టు 07 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఎల్బీనగర్ పరిధిలోని వనస్థలిపురం డివిజన్ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఎన్.బి.ఎస్.యు డబుల్ సర్ఫేస్ ఫోటో తెరఫీ యూనిట్లను జి జి హెచ్ మహేశ్వర సూపరిడెంట్ డాక్టర్ బి నాగేందర్ ప్రారంభించారు. శిశువులలో సాధారణ పరిస్థితి. కామెర్లు నవజాత శిశువు చర్మం కొందరిలో కామెర్లుగా మారుతుంది శిశువు చర్మం మరియు నీలి రంగుగా పసుపు రంగులో కనిపిస్తాయి అలా రాకుండా ఉండటానికి ఎన్ బి ఎస్ యు డబుల్ సర్ఫేస్ ఫోటో థెరపీ ని ఉపయోగించడం వలన శిశువుల చర్మం సాధారణ స్థితిలోకి రావడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏహెచ్ సూపరిడెంట్ డాక్టర్ కృష్ణ ఆర్ఎంఓ డాక్టర్ జయమాల పిడియాట్రిక్ డాక్టర్ అనిత గైనకాలజిస్ట్ హెచ్ఓడి అనిత డాక్టర్ సునీత డాక్టర్ ఉమా శంకర్ డాక్టర్ సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## 12 లక్షలకు పైగా వినియోగదారుల విశ్వాసంతో ముందుకు దూసుకెళ్తున్న టయోటా ఇన్నోవా

టయోటా ఇన్నోవా తన పరివర్తనశీలత, కాలాతీత విలువలతో కూడిన శాశ్వత వారసత్వం

TOYOTA

**శేరిలింగంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** భారతదేశంలో తన ప్రయాణంలో గర్వించదగిన మైలురాయిని చేరుకున్న టయోటా కిర్లోస్కర్ మోటార్ మిలియన్ల భారతీయ కుటుంబాలు మరియు వ్యాపారాలకు విశ్వసనీయ సహచరుడిగా నిలిచిన టయోటా ఇన్నోవా యొక్క 20 అద్భుతమైన సంవత్సరాలను ఈరోజు జరుపుకుంటోంది. ఇన్నోవా, ఇన్నోవా క్రిస్టా మరియు ఇన్నోవా హైక్రాస్ వేరియంట్లలో ఇప్పటివరకు 12 లక్షలకు పైగా యూనిట్ల విక్రయాలతో, ఈ బ్రాండ్ వినియోగదారుల అపారమైన విశ్వాసానికి కాలాతీత విలువలకు నిదర్శనంగా నిలుస్తోంది.గత రెండు దశాబ్దాలుగా, వినియోగదారుల అభిరుచులు మరియు జీవనశైలిలో చోటుచేసుకున్న మార్పులను ప్రతిబింబిస్తూ ఇన్నోవా నిరంతర అభివృద్ధి చెందుతూ, టయోటా యొక్క నాణ్యత మన్నిక,విశ్వసనీయత అనే క్యూ డి ఆర్ తత్వశాస్త్రాన్ని స్థిరంగా నిబద్ధతగా కొనసాగిస్తోంది. ఈ విజయ మైలురాయి కేవలం సంఖ్యల గణాంకం మాత్రమే కాదు,ఇది లక్షలాది కుటుంబాల జీవితాల్లో నిలిచిపోయేలా చేసిన అసంఖ్యాక ప్రయాణాలకు, అప్రతిహత విశ్వాసానికి,విలువైన జ్ఞాపకాలకు దృఢమైన గుర్తింపుగా నిలుస్తుంది. టయోటా ఇన్నోవా మైలురాయి సందర్భంగా మాట్లాడుతూ... మిస్టర్ వరిందర్ వాధ్వా, వైస్ ప్రెసిడెంట్,సేల్స్, సర్వీస్ & యూస్డ్ కార్ బిజినెస్,టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇలా అన్నారు.

గత రెండు దశాబ్దాలుగా,టయోటా ఇన్నోవా భారతీయ వినియోగదారులతో అపారమైన భావోద్వేగ అనుబంధాన్ని ఏర్పరచు కుంది. ఇది కేవలం ఒక ప్రయాణానికి ఉపయోగించే వాహనం మాత్రమే కాకుండా, ఎన్నో కుటుంబాల జీవిత ప్రయాణాల్లో ఒక ప్రత్యేక భాగస్వామిగా మారింది.అది నిత్య ప్రయాణాలైనా, చిరస్మరణీయ రోడ్ ట్రిప్స్ అయినా. దాని భావోద్వేగ సంబంధానికి మించి, ఇన్నోవా భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో ఒక ప్రామాణికంగా నిలుస్తోంది.విశాలమైన ఇం టీరియర్స్, శక్తివంతమైన నిర్మాణ నాణ్యత, సున్నితమైన డ్రైవబిలిటీతో వినియోగదారుల అంచనాలను మించిపోయింది. ఇవన్నీ కలిసే,ఇన్నోవాను భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, ప్రియమైన ఎపి విగా నిలబెట్టాయి. టయోటా కిర్లోస్కర్ మోటార్ తన మాస్ హ్యాపీనెస్ దృక్కోణాన్ని కొనసాగిస్తూ, టయోటా ఇన్నోవా వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తోంది.ఇది భారతీయ వినియోగదారులకు నమ్మకానికి ప్రతీకగా, పరివర్తన డిజైన్‌కి పరిపూర్ణ ఉదాహరణగా మరియు కాలాతీత విలువలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. దేశవ్యాప్తంగా 12 లక్షల యూనిట్లను మించిపోయిన అమ్మకాలతో, ఇన్నోవా ప్రయాణం ఇక్కడితో ముగియలేదు.ఇది తన తదుపరి అద్భుతమైన అధ్యాయాన్ని ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది.

## ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు కార్నియల్ న్యూరోటైజేషన్‌లో గ్లోబల్ గుర్తింపు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) ప్రపంచంలో కార్నియల్ న్యూరోటైజేషన్ శస్త్రచికిత్స నిర్వహించే కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ 2019 నుంచి 40 పైగా ఈ తరహా శస్త్రచికిత్సలు నిర్వహించింది.అత్యుత్తమ ఫలితాలు నమోదు చేసింది. ఈ విధానంలో న్యూరోట్రోఫిక్ కెరటిటిస్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశలు కలిగించింది.ఈ వ్యాధికి గతంలో ఉపశమన చికిత్స మాత్రమే నిర్వహించేవారు.కార్నియల్ న్యూరోటైజేషన్' ఒక ప్రత్యేకమైన మైక్రోసర్జికల్ టెక్నిక్. ఇది సహజంగా నరాల సరఫరా కోల్పోయిన కార్నియాకు (కంటి పొర) మళ్లీ అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా ఉంటుంది. కార్నియా అనుభూతి కోల్పోతే కంటికి ఇరిటేషన్, గాయం జరిగినా గుర్తించలేని స్థితి ఏర్పడుతుంది. దీంతో సహజ రక్షణ ప్రతి చర్యలను ప్రభావితం చేస్తుంది. పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం వంటి చర్యలు ప్రభావితం అవుతాయి. ఈ అనుభూతి కోల్పోవడం అనేది పుట్టుకతో లోపం, గాయం, న్యూరోసర్జరీ తర్వాత నరాల డ్యామేజ్ వల్ల కలగవచ్చు.ఈ శస్త్రచికిత్స ప్రక్రియలో మైక్రోసర్జరీ టెక్నిక్ ఉపయోగించి ముఖం (ప్రత్యేకంగా నుదురు), కాలి భాగాల నుంచి ఆరోగ్యకరమైన స్పర్శ నరాలను తీసుకుని కార్నియా సమీపానికి జోడించడం జరుగుతుంది. కొన్ని నెలల వ్యవధిలో ఈ నరాలు కార్నియాలోకి ప్రవేశిస్తాయి. అనంతరం ఆ అనుభూతిని తిరిగి లభిస్తుంది. ఈ విధంగా మళ్లీ పొందిన అనుభూతి వల్ల పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం, గాయాల మానడం వంటి కంటి సహజ క్రియలు యథాతథంగా జరుగుతాయి. ఇది కంటికి సాంత్వన కలిగించడమే కాక, దృష్టిని కాపాడడంలో కూడా సహాయపడుతుంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కార్నియల్ న్యూరోటైజేషన్ విధానం ప్రపంచంలోనే ప్రత్యేకంగా నిలిచింది. ఎందుకంటే, ఇందులో ప్రత్యేక నైపుణ్యం, ఆధునిక సాంకేతికత, విప్లవాత్మక చికిత్స అమలు ఒకేచోట ఉంటాయి. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రపంచంలోని అరుదైన కేంద్రాలలో ఒకటి. ఇక్కడ కార్నియల్ నిపుణులు, న్యూరోసర్జన్లు, ఆక్యులోప్లాస్టిక్ సర్జన్లు, అనస్థీషియాలజిస్టులు, న్యూరాలజిస్టులు, సహాయక సిబ్బంది ఒకేచోట పని చేస్తారు.

**ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ గురించి :** ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 1987లో స్థాపించబడింది. అందరికి ఉత్తమ, సమాన కంటి ఆరోగ్య వ్యవస్థలను నిర్మించడం లక్ష్యం. ఈ సంస్థ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలోని బ్లైండ్ నెస్ నివారణ కోసం గుర్తించబడిన అధికారిక సహకార కేంద్రంగా కూడా ఉంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ రూపొందించిన ఐ హెల్త్ పిరమిడ్ (కంటి ఆరోగ్య పిరమిడ్) మోడల్ (గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాల వరకు అన్ని స్థాయిల ప్రజలను కవర్ చేస్తుంది. అత్యున్నత, సమగ్ర, నిరోధక, చికిత్స, పునరావాస సేవలు అందిస్తుంది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఐ కేర్ నెట్‌వర్క్ ప్రస్తుతం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, ఒడిషా,కర్ణాటక రాష్ట్రాల్లో 310 పైగా కేంద్రాలతో విస్తరించబడి ఉంది. ఇప్పటివరకు 2 కోట్ల 40 లక్షల మందికి పైగా సేవలు అందించారు.అందులో 50 శాతం పైగా సేవలు పూర్తి ఉచితంగా అందించబడ్డాయి. ఇందులో రోగం క్లిష్టత చూడకుండా ఈ సేవల అందించబడ్డాయి.

## సోనాలికా ఏప్రిల్-జూలై' 25లో 53,772 మొత్తం ట్రాక్టర్ అమ్మకాలు

కొత్త రికార్డు బద్దలు కొట్టే పనితీరును సాధించింది



**శేరిలింగంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి):** భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా తన ఎఫ్ వై 26 ప్రయాణంలో ముందుకు దూసుకుపోతోంది మరియు కేవలం 4 నెలల్లోనే 50,000 అమ్మకాల మార్కును గర్వంగా దాటింది. కంపెనీ ఏప్రిల్-జూలై'25 మధ్య 53,772 యూనిట్ల రికార్డు మొత్తం ట్రాక్టర్ అమ్మకాలను నమోదు చేసింది, ఇది కంపెనీ యొక్క ఆవిష్కరణ మరియు దేశీయ మార్కెట్లో బ్రాండ్ యొక్క నిరంతర వృద్ధికి పునాదిగా ఉండే బలమైన విలువలను ప్రతిబింబిస్తుంది. అత్యాధునిక వ్యవసాయ యాంత్రీకరణను అందించడం ద్వారా వ్యవసాయ సమాజం మెరుగైన పంటను పొందేందుకు సోనాలికా కట్టుబడి ఉంది.రోబోటిక్ కార్యకలాపాలతో సోనాలికా యొక్క ప్రపంచ నంబర్ 1 ట్రాక్టర్ ప్లాంట్ 2 నిమిషాల్లో హెవీ డ్యూటీ ట్రాక్టర్‌ను తయారు చేయగలదు. ట్రాక్టర్ తయారీకి సంబంధించిన దాదాపు ప్రతిదీ–శక్తివంతమైన కానీ ఇంధన సామర్థ్యం గల ఇంజిన్లు, అత్యుత్తమ ట్రాన్స్‌మిషన్లు మరియు విభిన్న రంగాలలోని రైతుల ప్రాంత కేంద్రీకృత అవసరాలను తీర్చడానికి అధునాతన హైడ్రాలిక్స్ తయారు చేయడానికి ఈ సౌకర్యం అధునాతన ప్రక్రియలతో అమర్చబడి ఉంది. భారతదేశంలో దాని అతిపెద్ద ఛానల్ భాగస్వామి నెట్‌వర్క్ ద్వారా రాబోయే పండుగ సీజన్ డిమాండ్‌ను తీర్చడానికి మరియు రైతులకు పండుగ ఆనందాన్ని అందించడానికి కంపెనీ పూర్తిగా సిద్ధంగా ఉంది.కొత్త రికార్డు పనితీరుపై తన ఆలోచనలను పంచుకుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, "మా హెవీ డ్యూటీ ట్రాక్టర్లు ఉద్దేశ్యంతో నడిచేవి మరియు రైతులు నమ్మకంగా ముందుకు సాగడానికి శక్తినిచ్చే శక్తితో సిద్ధంగా ఉన్నాయి. ఏప్రిల్-జూలై'25లో 53,772 యూనిట్ల మొత్తం ట్రాక్టర్ అమ్మకాలను చేరుకోవడానికి 4 నెలల్లో 50,000 ట్రాక్టర్ అమ్మకాల మార్కును అధిగమించినందుకు మేము సంతోషిస్తున్నాము. సెప్టెంబర్' 25 వరకు ఆశాజనకమైన రుతుపవనాల అంచనాలు మరియు బంపర్ రబీ పంటతో,రైతులు మెరుగైన వ్యవసాయ ఉత్పాదకత కోసం కొత్త పరిష్కారాలను తక్షణమే స్వీకరిస్తున్నారు. భారతదేశం త్వరలో అతిపెద్ద పండుగ సీజన్‌లోకి ప్రవేశిస్తున్నందున,మన ప్రపంచంలోనే నంబర్ 1 ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ కర్మాగారం ట్రాక్టర్ల కోసం ప్రతి రైతు యొక్క ప్రత్యేకమైన డిమాండ్‌ను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది మరియు గరిష్ట రైతు సంతృప్తి కోసం సకాలంలో డెలివరీలను నిర్ధారించడానికి మా డీలర్‌షిప్‌లు బాగా నిల్వ ఉన్నాయి.

## పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ

చేసిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** పారిశుధ్య కార్మికులు పిపి కిట్లు ధరించి, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలిపారు.శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి,శేరిలింగంపల్లి,కొండాపూర్,భారతి నగర్ డివిజన్లో పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన పీపీఈ కిట్లను గురువారం శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,జోనల్ కమిషనర్ హేమంత్ బొర్ఖడే,డీసీ శ్రీమతి శశిరేఖ,ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు అందచేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న పరిస్థితుల్లో,వారి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనదే అని అన్నారు.పీపీఈ కిట్లు అందించడం ద్వారా వారి భద్రతను సమర్థంగా కాపాడగలగుతాం. ముఖ్యంగా వారి ప్రధాన భద్రత కోసం కార్మికులందరికీ పిపిఈ కిట్లు, హెల్మెట్లు, గ్లౌజ్ వంటి రక్షణ కవచాలు అందించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అన్ని తెలిపారు. ఈ పీపీఈ కిట్ల బ్యాగ్ లలో రెయిన్ కోర్ట్, టోపి, మాస్కులు, శాని టైజర్లు, కొబ్బరినూనె, సబ్బులు, షూస్, హాండ్ గ్లౌస్‌లు వంటి 11 రకాల వస్తువులు ఉంటాయి అని, వీటిని సద్వినియోగ పర్చుకొని విధి నిర్వహణ లో ఆరోగ్యము గా ఉండాలని తెలియచేసారు. విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు.ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. పారిశుధ్య కార్మికులకు ఏ కష్టం వచ్చినా, తాము అండగా ఉంటామన్నారు.పారిశుధ్య కార్మికుడి మృతి జరిగినప్పుడు,వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించబడుతుంది.ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలో పలువురికి ఉద్యోగాలు కల్పించాం అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఓ హెచ్ శ్ర శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు, సత్యనారాయణ, రంగస్వామి పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

– పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప





**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 07 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్ఎస్ఎస్, కొత్తపల్లి హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు నరేందర్, రాఘవేందర్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు రాఖీలు కట్టించి ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతిక.అదే విధంగా అక్క తమ్ముళ్ల అనుబంధానికి, ఆప్యాయతకు మరో ప్రతిరూపం అని అన్నారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మా పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను ముందస్తుగా విద్యార్థుల చేత నిర్వహించడం చాలా అభినందనీయమని కొనియాడారు.తర్వాత ఉపాధ్యాయులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుంది

– సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ %జి% అన్నారు. గురువారం వికారాబాద్ సంగం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థులకు విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్‌ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో ముచ్చటించారు. ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట గది, టై లెట్స్, బియ్యం నాణ్యత మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## తుంకుల్ గడ్డ గిరిజన సంక్షేమ గురుకులంలో ఉపాధ్యాయులను నియమించాలి - ఎస్ఎఫ్ఐ





**పరిగి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** తుంకుల్ గడ్డ (విద్యారణ్యపురి) గిరిజన సంక్షేమ గురుకులంలో ఉపాధ్యాయులను నియమించాలని గురువారం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు నిరసన తెలియజేశారు. ఈ విషయం తెలుసుకొని గిరిజన సంక్షేమ బాలికల గురుకులాన్ని సందర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ తదనంతరం మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఉపాధ్యాయులను, లెక్చరర్ లను నియమించకపోవడం అన్యాయమని అన్నారు. గురుకుల పాఠశాలలు కళాశాలన్నీ సమస్యల నిలయంగా మారాయని, ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థినిలు తరగతులు జరగక మేము ఎలా చదువుకోవాలి అని తమ బాధను నిరసన రూపంలో తెలియజేస్తున్నారని తెలిపారు. రికార్డెడ్ క్లాసులు వినిపిస్తే ఏదైనా సందేహం వస్తే ఎవరిని అడగాలని ప్రిన్సిపల్ నీ నిలదీశారు. విద్యాధికారులు కలెక్టర్ స్పందించి గురుకులాల్లో మేను ప్రకారం సరైన ఆహారం, కనీస వసతులు కల్పించాలని వెంటనే ఖాళీగా ఉన్న లెక్చరర్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థినులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. లేనియెడల విద్యార్థినిలు వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ నాయకులు సచిన్, నితిన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## సిఆర్ ఫౌండేషన్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన

– చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ కేంద్రం తరుపున చేనేత వస్త్ర ప్రదర్శన





**శేరిలింగంపల్లి, ఆగస్టు 07 (ప్రజాజ్యోతి) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత వస్త్రాలు చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి అని అభిహార నుంచి వచ్చిన చేనేత నిపుణులు ముళ్ళపూడి సుధారాణి అన్నారు.చీరలు నేసే క్రమంలో చేనేత కార్మికుల నైపుణ్యతని,శ్రమని గురించి వివరించారు.ఆరోగ్యం, మన్నిక, అందం, సున్నితత్వం కలిగిన చీరలు మహిళల్ని ఆకట్టుకున్నాయి.చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా సంక్షేమ కేంద్రం తరపున చేనేత వస్త్ర ప్రదర్శన జరిగింది.ముందుగా సంక్షేమ కేంద్రం విద్యార్థినులు వృద్ధాశ్రమ మహిళలు 100 మందికి పైగా ఊరేగింపుగా స్లోగన్లు ఇస్తూ ముందుకు నడిచారు.చేనేతను కాపాడుకుందాం! చేనేత కార్మికులను ప్రోత్సహిద్దాం! అనే నినాదాలు మిన్నంటాయి.ఈ కార్యక్రమంలో ఉష అడ్వైజర్ పి జె చంద్ర శేఖర్ సి ఆర్ ఫౌండేషన్ ఆఫీస్ బేరర్, డాక్టర్ ప్రతిభ, కల్పన జోషభట్ల ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్, వంకా లక్ష్మి, ఆరుట్ల మమత,లలిత పాల్గొన్నారు.డాక్టర్ బి వి విజయలక్ష్మి ,డాక్టర్ కూనంనేని రజని, డాక్టర్ అరుణ, మంజరి, మెహర్ ఫాతిమా, విజయ నర్సింగ్, జ్యోత్స్న కూడా హాజరయ్యారు.వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ఉపాధి అని పిజె చంద్రశేఖర్ అన్నారు .చేనేత వస్త్రాలపై జిఎస్టి తొలగించాలని ప్రతిభ డిమాండ్ చేశారు. అదేవిధంగా లలిత వందన సమర్పణ చేశారు.

## జగిత్యాల ఓల్డ్ హైస్కూలును తనిఖీ చేసిన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ .వి. దుర్గాప్రసాద్

జగిత్యాల, ఆగస్ట్ 07, ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లా కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాతనను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తనిఖీ చేశారు, ఈరోజు ఉదయం విద్యార్థుల ప్రార్థన సమయంలో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరునుపరిశీలించారు,మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగి



తెలుసుకొన్నారు, పాఠశాలలో లైబ్రరీ మరియు ల్యాబ్ యొక్క వినియోగంపై ఆరా తీశారు గత మే మాసంలో ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పై ఇచ్చిన శిక్షణ పాఠశాలలో ఏ మేరకు అమలు అవుతుందని తనిఖీ చేశారు . అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి లెసన్ ప్లాన్స్ టీచింగ్ డైరీలు మరియు బేస్ లైన్ జవాబు పత్రాలను తనిఖీ చేశారు. భవిత కేంద్రము ను తనిఖీ చేశారు అనంతరం ఈ మాసంలో ఉద్యోగ విరమణ పొందుతున్న దుర్గా ప్రసాద్ ని పాఠశాల సిబ్బంది సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము మండల విద్యాధికారి చంద్రకళ సెక్టోరియల్ ఆఫీసర్లు మహేష్ రాజేష్ పి ఆర్ టి యు టి పిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఫుట్ పాయిజన్ తో మరణించిన ఆవుకు ఖననం

జగిత్యాల, టౌన్ ,ఆగస్టు 05, (ప్రజా జ్యోతి)

ఈరోజు జగిత్యాల పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండ్ లో ఒక ఆవు ఫుడ్ పాయిజన్ తో మరణించగా విషయం తెలిసి అక్కడికి చేరుకొని మున్సిపల్ సిబ్బందికి మరియు పోలీస్ శాఖ వారికి సమాచారం




ఇవ్వడం జరిగింది. అనంతరం ఆవుకి హిందూ శాస్త్రం ప్రకారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీసుకెళ్లి ఖననం చేయడం జరిగింది దీనికి సహకరించినటువంటి మున్సిపల్ సిబ్బందికి మరియు పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అదేవిధంగా పట్టణంలో ఉన్నటువంటి ఆవుల యజమానులను ఒకటి కోరుకుంటున్నాము దయచేసి ఆవులను రోడ్లపై విడిచి పెట్టకండి ఇంటి వద్దనే పెంచుకోవాల్సిందిగా కోరుకుంటున్నము ఆవుల వల్ల అనేక వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది అదేవిధంగా ఆవులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణించడం జరుగుతుంది కావున దయచేసి అవును రోడ్ల పైన విడిచి పెట్టకండి.

## పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

### ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి రాజకీయంగా రాణించాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల రాంమూర్తి అన్నారు. పద్మశాలీల ఆత్మ గౌరవ దినోత్సవమైన జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి ఆధ్వర్యంలో స్థానిక పూసాల రోడ్ లో చేనేత కార్మికులను సన్మానించి,స్వీట్లు పంపిణీ చేసి చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వేముల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి అయిల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ లు మాట్లాడుతూ ఓదెల దేవస్థాన చైర్మన్ గా చీకట్ల మొండయ్య, డైరెక్టర్ గా సామల యమున లకు నియామకానికి అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మండల పద్మశాలీ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులకు ఆదుకోవాలని , ప్రభుత్వ పరంగా అమలయ్యే సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించాలని కోరారు. జిల్లా పద్మశాలి సంఘం చేనేత కార్మికులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం చేనేత కార్మికులను, మహిళలను నేత వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ సామల యమున -హరికృష్ణ దంపతులను సత్కరించారు . ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా మురళి, ప్రధాన కార్యదర్శి తుమ్మ రాములు, పోపా జిల్లా కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి గాదాసు రవి, జిల్లా సంఘం నాయకులు పెగడ పరశు రాములు, ఆడెపు చంద్రమౌళి, చిప్ప భాస్కర్, భూర్ల ధనుంజయ్, ఎజిపి దూడం ఆంజనేయులు, లయన్స్ క్లబ్ ప్రతినిధి మాటేటి శ్రీనివాస్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు దూడం రమేష్, వర్తక సంఘం నాయకులు వెంగళ లింగమూర్తి, సుంక చంద్రయ్య, కామని వెంకట రమణ, ఎలిగేటి రమేష్, పెగడ శ్యాం సుందర్, గోలి శ్రీనివాస్, మేరుగు వెంకటేష్, సుంక మహేష్, ఎల్లే రాజు, దూడం లింగమూర్తి, వెంగళ భిక్షపతి, వల్స చందు , కామని సురేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో నేత కార్మికులు, మహిళలు పాల్గొన్నారు



## వేలిముద్రల దివ్యరహస్యం -మన ఉనికికి సాక్ష్యం చెప్పే దివ్య సంతకం

### ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్‌కుమార్

జగిత్యాల, ఆగస్ట్ 07, ప్రజాజ్యోతి:

మనిషి ఉనికి విశ్వసృష్టిలో అతి చిన్న భాగంలా కనిపించినా, అతని ప్రత్యేకతసృష్టివైభవాన్నిప్రతిబింబిస్తుంది. ఈ ప్రత్యేకతకు నిశ్శబ్ద సాక్ష్యం వేలిముద్రలు. మనిషి పుట్టకముందే, గర్భధారణ నాలుగో నెలలోనేఈరేఖలుఆకారమవుతాయి. బాహ్య ప్రపంచాన్ని తాకకముందే శిశువు శరీరంపై దివ్యసంతకం రాయబడుతుంది. తల్లిదండ్రులకూ పోలికలేని ఈ ప్రత్యేక రేఖలు, సృష్టికర్త కళాకౌశలానికి నిదర్శనం. ఎప్పుడూ పునరావృతం కాని కొత్త ఆకృతితో ప్రతి మనిషి శరీరాన్ని దివ్యకళాకారుడు అలంకరిస్తాడు. ఈ రేఖలు ఎక్కడో అజ్ఞాత తరంగాల ముద్రల్లా, విశ్వసృష్టి గాథను చెబుతాయి.

ప్రపంచంలో ఇప్పటివరకు ఎవరి వేలిముద్రలు మరెవరివి కలిసిన ఉదాహరణ లేదు. ప్రతి వేలిముద్ర విశ్వసృష్టి ఏకైకతను ప్రతిబింబించే నిశ్శబ్ద సాక్ష్యం. సహజంగానే మనసులో ఒక ప్రశ్న తళుక్కుమంటుంది %-% “ఇలాంటి అద్భుతాన్ని మరొకరు సృష్టించగలరా?” సమాధానం స్పష్టమే %-% లేదు. ఈ అసామాన్య ప్రత్యేకతను అందించగలదు ఏకైక సృష్టికర్త మాత్రమే. ఆధునిక శాస్త్రం, యాంత్రిక మేధస్సు, గణనశక్తి ఏదీ ఈ దివ్యరేఖలను పునరావృతం చేయలేవు. ఇది మానవ బుద్ధికి అతీతమైన పరమ ప్రణాళిక.వేలిముద్రలలో మరో అద్భుతం, అవి నాశనం కావు. చర్మం కాలిపోయినా, దెబ్బతిన్నా, అదే రూపంలో తిరిగి వస్తాయి. దీని ద్వారా ఈ రేఖలు కేవలం చర్మంపై మాత్రమే కాకుండా మన అంతరంగంలోనూ చెక్కబడి ఉన్నాయని అర్థమవుతుంది. మన శరీరంలోని మరే భాగమూ తన మూలరూపాన్ని ఇంత ఖచ్చితంగా తిరిగి పొందదు. ఇది సృష్టి వెనుక ఉన్న ఆ లోతైన చైతన్యాన్ని మనకు గుర్తు చేస్తుంది. శాస్త్రం దీనిని జీవకణ జ్ఞాపకశక్తి అని పిలిచినా, ఆధ్యాత్మికత దాన్ని ఆత్మసంతకంగా చూస్తుంది. ప్రతి వంపు, ప్రతి చుట్టుక, ప్రతి చిట్కా విశ్వనియంత రాసిన సంకేతభాషే.

భారతీయ సంప్రదాయాలు ఈ రేఖలను “దేవుని భాష”గా భావించాయి. అందుకే హస్తసాముద్రికం, జ్యోతిష్యం వంటి శాస్త్రాలు ఈ రేఖల ఆధారంగా మన కర్మగాథలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాయి. నిశ్శబ్దంగా ఉ



న్న ఈ రేఖలు మన ఉనికిని, మన గతాన్ని, మన భవిష్యత్తును సూచిస్తాయి. జన్మానికి ముందే మన శరీర ప్రత్యేకత నిర్ణయించబడితే, మన జీవితం కూడా ఒక దివ్యప్రణాళికలో భాగమని అనిపించదు కాని?

శాస్త్రం మాటరానప్పుడు ఆధ్యాత్మికత మన చెవిలో మృదువుగా చెబుతుంది %-%“ఈ సృష్టి వెనుక ఎవరో ఒకరు ఉన్నారు%® % ఆయన చూస్తున్నారు, అర్థం చేసుకుంటున్నారు, సృష్టిస్తున్నారు.”

ప్రకృతి చూపుతున్న ఈ నిఖార్సయిన ఖచ్చితత్వం వెనుక పరమబుద్ధి, పరమప్రేమ నిండిన సృష్టికర్త ఉన్నాడని భారతీయ తత్త్వశాస్త్రం బ్రహ్మం అని పిలుస్తుంది. ప్రతి వేలిముద్ర ఒక దివ్యపాస్‌వర్డ్ వంటిది %-% దాన్ని సృష్టించిన వాడికే దాని అసలు అర్థం తెలుసు.

ప్రతి శరీరంపై కొత్త సంతకం వేసే ఆ మహాకళాకారుడు ఒక్కడే. ప్రతి ముద్ర మౌనంగా చెబుతుంది:

“జాగ్రత్త! నీవు సాధారణం కాదని తెలుసుకో. నీ ఉనికిలోనే అనంత చైతన్యం దాగి ఉంది. ఈ జీవితం ఒక దివ్యకళాఖండం, దాని వెనుక ఉన్న సృష్టికర్తను గుర్తించు

## వరలక్ష్మీ వ్రత మహిమ -సనాతన సంప్రదాయం సాక్షిగా

జగిత్యాల, ఆగస్టు 07, ప్రజాజ్యోతి

భారతీయ సనాతన సంప్రదాయాల్లో మహిళల ఆచారవిహిత జీవితాన్ని అత్యంత పావనంగా నిలబెట్టిన వ్రతాల్లో వరలక్ష్మీ వ్రతం ఒక అగ్రగణ్యమైనది. ఇది కేవలం పూజాకార్యక్రమం మాత్రమే కాకుండా స్త్రీజాతి గౌరవం, కుటుంబ శ్రేయస్సు, ధనసంపద, ఆరోగ్యం, సౌభాగ్యం, సంతానం వంటి అనేక అనుగ్రహాలను ప్రసాదించే పవిత్ర ఆధ్యాత్మిక సాధన. శుక్రవారం లక్ష్మీదేవిని ఆరాధించడం వల్ల కలిగే ఫలితాలు అశేషం. స్కాంద పురాణం, పద్మ పురాణం, భవిష్యత్తర పురాణం వంటి గ్రంథాలు ఈ వ్రతం ప్రాముఖ్యతను విపులంగా ప్రస్తావించాయి. ఒకప్పుడు మాగధ దేశంలో చారుమతి అనే సతీధర్మానురక్త స్త్రీ తన స్నేహితులతో కలిసి ఈ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించగా మహాలక్ష్మీ ప్రత్యక్షమై ఆమె కుటుంబానికి ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌఖ్యం ప్రసాదించిందని పురాణాలు చెబుతున్నాయి. అప్పటి నుండి ఈ వ్రతం సమస్త మహిళలలో వ్యాప్తి చెందింది.

ఈ వ్రతంలో ఉదయం స్నానమాచరించి ఇంటిని శుభ్రపరచి తలుపు ముందు మగ్గు రంగులతో రంగవల్లి వేసుకొని వ్రతదేవతకు ప్రతీకగా కలశాన్ని బియ్యం నింపి, పైభాగంలో నీరు పోసి మామిడి ఆకులు అమర్చి కొబ్బరికాయ ఉంచి



పసుపు, కుంకుమ రాసి కొత్త వస్త్రం కప్పి మంగళకలశం రూపంలో మహాలక్ష్మిని ఆహ్వానిస్తారు. కలశానికి తూర్పు వైపు దీపారాధన చేసి ముందుగా గణపతిని ప్రార్థించి ఆ తరువాత ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, విజయలక్ష్మి, విద్యాలక్ష్మి, ధైర్యలక్ష్మి అనే అష్టలక్ష్ములను ఆహ్వానించి పుష్పార్చన, హారతులు సమర్పిస్తారు. పూజాక్రమంలో “ఓం మహాలక్ష్మ్యై నమః”, “ఓం సముద్రతనయై నమః”, “ఓం విష్ణువల్లభాయై నమః” వంటి వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి జపిస్తారు. భక్తులు ధ్యాన శ్లోకంగా “పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే, నారాయణప్రియే దేవి సుప్రభాతం నమోస్తుతే” అని పఠించి మహాలక్ష్మిని స్మరిస్తుండలి

పూజలో ముఖ్యమైన భాగం వరలక్ష్మీ వ్రతకథ వినడం. మాగధ దేశంలోని చారుమతి అనే సతీధర్మవతి స్త్రీకి లక్ష్మీదేవి ప్రత్యక్షమై ఈ వ్రతాన్ని ఆచరించమని ఉపదేశించగా, చారుమతి కుటుంబం ఐశ్వర్యం, ఆరోగ్యం, సంతానసంపదతో నిండిపోయింది. ఆమెలో మార్పును చూసి ఇతర మహిళలు కూడా వ్రతాన్ని ఆచరించడం ప్రారంభించారు. ఈ విధంగా వ్రతం విశ్వాసంతో, భక్తితో, తరతరాలుగా కొనసాగుతోంది.

నైవేద్యం కోసం బెల్లం వడలు, బూరెలు, పులిహోర, దద్దోజనం, పాయసం, చక్కెర పొంగలి వంటి పదార్థాలు తయారు చేసి5 నైవేద్యాన్ని మహాలక్ష్మికి సమర్పించి తరువాత బంధువులు, స్నేహితులతో పంచుకుంటారు. ఈ రోజున స్త్రీలు ఒకరికి ఒకరు తూర్పు కప్పులు, పసుపు, కుంకుమలు ఇచ్చుకోవడం ఆనవాయితీ. ఇది స్నేహం, ఆప్యాయత, సోదరభావం పెంచుతుంది. వివాహిత స్త్రీలకు సౌభాగ్యం కాపాడడం, అవివాహితలకు సద్గుణభర్త లభించడం ఈ వ్రతఫలమని విశ్వాసం.

శాస్త్రీయంగా కూడా ఈ వ్రతానికి ప్రాముఖ్యత ఉంది. కలశంలో నింపిన నీరు జీవనాధారాన్ని సూచిస్తే, కొబ్బరికాయ మేధస్సును, మామిడి ఆకులు ప్రాణశక్తిని, పసుపు, కుంకుమ శుభప్రతీకలను సూచిస్తాయి. దీపం వెలిగించడం జ్ఞానప్రకాశానికి సూచన. కథ వినడం సానుకూల భావనను పెంపొందిస్తుంది. వరలక్ష్మీ వ్రతం కేవలం ఆచారం మాత్రమే కాదుబీ అది స్త్రీజీవితాన్ని ఐశ్వర్యం, ఆనందం, సౌభాగ్యం, సాంత్వనతో నింపే ఒక ఆధ్యాత్మిక సాధన. ప్రతి కుటుంబం ఈ వ్రతాన్ని ఆచరించి మన సనాతన సంస్కృతిని తరతరాలకు చేరవేయాలి. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల్లోనూ సంప్రదాయ అవగాహన కల్పించడం ఒక సామాజిక కర్తవ్యమని పేర్కొనబడింది. కాబట్టి ఈ వ్రతం వెనుక ఉన్న ఆధ్యాత్మికత, శాస్త్రీయత, సామాజిక ఐక్యతను గ్రహించడం ఆధునిక యువతకు అవసరం. మన ఇంటింటా భక్తి దీపం వెలుగుతూ, లక్ష్మీ కటాక్షం కురవాలని ఆకాంక్షిస్తున్నాను.

## తల్లిపాలు అమృతం లాంటివి

- బిడ్డకు ముర్రుపాలు తప్పనిసరి
- తల్లి బిడ్డల సంక్షేమానికి ప్రభుత్వ ఆసుపత్రి సేవలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 07,(ప్రజాజ్యోతి)

తల్లిపాలు అమృతంతో సమానమని, ఇవి కేవలం బిడ్డ ఆకలి తీర్చడమే కాకుండా ఔషధంలా పనిచేస్తూ రోగనిరోధక శక్తిని పెంచుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో కళాభారతిలో తల్లిపాల ప్రయోజనాలపై ఏర్పాటుచేసిన తల్లులు, స్వయం సహాయక సభ్యుల అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు.సాధారణ ప్రసవం అయినా, సిజేరియన్ చేసినా మొదటి గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సమయం వృథా చేయకూడదని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తల్లిపాల ఆవశ్యకతను ప్రతి మహిళకూ వివరించాలని సూచించారు. గర్భిణీలు, శిశువులకు ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. వారి సంక్షేమం, ఆరోగ్యం కోసం వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ కు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్ ను ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రూపొందించి




ఆ సేవలను అమలు చేస్తారని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లాలో తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేశామని అన్నారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలు తప్ప వేరే ఆహారం, నీరు ఇవ్వరాదని అన్నారు. ఆరవ నెల నుండి అనుబంధ పోషకాహారం ప్రారంభించాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బిడ్డకు కనీసం ఏడాది పాటు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వకపోతే బిడ్డలో ఎదుగుదల తక్కువగా ఉండి పోషకాహార లోపం ఏర్పడుతుందని, తద్వారా అనారోగ్యం పాలవుతారని తెలిపారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతపై ప్రొఫెసర్ బీజు ఆధ్వర్యంలో చల్మెడ నర్సింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకం, నృత్య రూపకం ఆకట్టుకున్నాయి.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తల్లులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

### నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం

### చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 07, (ప్రజాజ్యోతి)

చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు.అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న





ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు.

అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

## ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించిన ఐపీఎస్ పాఠశాల విద్యార్థులు.....

సుల్తానాబాద్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి ):

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాహనాల తయారీ, వాటి ఉ



పయోగాలను పరికరాలను అమర్చే విధానాలను ప్రత్యక్షంగా త్రీడీ పెయింటింగ్ విధానాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించడం వలన విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించవచ్చనీ వారికి ఏది బాగా సరిపోతుందో తెలుసుకోవచ్చని,పరిశ్రమలో ఉపయోగించే కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం ద్వారా, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు.కొన్నిసార్లు, పరిశ్రమ సందర్శనల ద్వారా, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని. ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ విద్యార్థులకు సందర్శనలు వారి చదువు, కెరీర్ కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు.విద్యార్థులు మాట్లాడుతూ ఈ సెంటర్ ను సందర్శించే వరకు ఐటిఐ లో ఇంత గొప్ప అవకాశం,టెక్నాలజీ ఉందని తెలుసుకున్నామన్నారు.ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ,కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఇన్చార్జి ప్రిన్సిపల్స్ ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మృతికి మట్టా నివాళి.

సత్తుపల్లి ఆగస్టు07(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని కిష్టారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నాగేశ్వరరావు ఇటీవల ద్విచక్ర వాహనం తో యాక్సిడెంట్ అయింది. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినాడు. అతని



మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మంచి నాయకుడిని కోల్పోయానని, అన్నివిధాలా పార్టీ కి అండగా ఉండే వాడని,సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో నరుకుల్ల అప్పారావు, పానెం ఈశ్వర్,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

# కృష్ణయ్య, శ్రీనివాసరావుకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు..

తల్లాడ, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి న్యూస్):
లితల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య, కళ్యాణపు శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. వారి



దశదిన కర్మ గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై వారి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా మురళి, కేతినేని చలపతి, మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు, నాయుడు శ్రీనివాసరావు, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం

తిరుమలాయపాలెం, ఆగస్టు 7, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.



తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ముర్రుపాలు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాగించడం వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి గర్భిణి ప్రసవం పొందిన వెంటనే ముర్రు పాల విషయంలో అశ్రద్ధ వహించవద్దని, ముర్రుపాలె శిశువుకి మొదటి టీకా అని తెలియజేశారు. ప్రతి అంగన్వాడీ టీచర్ బాధ్యతగా ముర్రుపాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు ముందుగానే వివరించాలని తెలియజేశారు. ప్రతి అంగనవాడి కేంద్రంలో మునగాకు పొడిని సిద్ధం చేసి ఉంచారని, అది తినడం వలన గర్భిణీకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతి ఒక్క గర్భిణీ క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లలో మునగాకు పొడిని ఆహారంలో భాగంగా రోజు తినాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత, సూపర్వైజర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, టీచర్స్ వాణి, సుభాషిని, లక్ష్మి, వీరబాబు, ఏఎన్ఎం నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ గీత, స్వరూప, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గేటు కారేపల్లికి చెందినప్రముఖ న్యాయవాది మృతి.

కారేపల్లి, ఆగస్టు 8, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది పరస అనంత నాగేశ్వరరావు(45) గుండెపోటుతో మరణించినాడు. వృత్తిరీత్య గురువారం ఉదయం హైకోర్టుకు వెళ్ళినారు. కోర్టులో కేసుల పరిశీ లనలో ఉండగా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కోర్టు ప్రాంగణంలోని కుప్పకూలిపోయినాడు. తోటి లాయర్లు, సిబ్బంది హుటాహుటిన వైద్య నిమిత్తం తరలించాలని ప్రయత్నం చేయగా అప్పటికె మృతి చెందినాడని నిర్ధారణ అయింది. అనంత నాగేశ్వరరావు పుట్టుక ఉన్నత కుటుంబంలో పుట్టినా తర్వాత పరిస్థితిలు అనుకూ లించక కుటుంబం పూర్తిగా పేదరికంలోకి వెళ్ళినది. తండ్రి చదివించే పరిస్థితి లేకపోతే స్వతగా పార్ట్ టైం పని చేసుకుంటూ కష్టపడి చదివి లాయర్ పట్టా చేపట్టాడు. పెద్దల సూచన సలహాల ప్రకారం హైకోర్టులో సీనియర్ లాయర్ దగ్గరచేరి పూర్తి నైపుణ్యం నేర్చుకొని స్వతగా ప్రాక్టీస్ మొదలెట్టి అంచలంచలుగా ఎదిగి ప్రభుత్వ రెవెన్యూ లాయర్ గా మూడు సంవత్సరాలు పని చేశారు. గేట్ కారేపల్లి గ్రామంలో అందరితో సఖ్యతగా, అందరివాడిగా ఉంటూ అందరి మన్ననలు పొందాడు. నేడు ఆయన ఇక లేడు అని తెలియగానే గ్రామమంతా శోకసముద్రంలో మునిగిపోయింది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని గ్రామస్తులంతా కోరుకున్నారు. ఆయనకు తల్లి, భార్య, తమ్ముడు, కొడుకు, కూతురు కలరు.



# సత్తుపల్లిలో ఐఎన్టీయూసీ నల్ల బ్యాడ్జి లతో నిరసన.

## సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ వినతి పత్రం.

సత్తుపల్లి ఆగస్టు07(ప్రజా జ్యోతి).

స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఉద్యోగులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనతో గురువారం జే.వి.ఆర్ ఓసి, కిష్టారం ఓసి,జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు,బాలాజీ, నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ,ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యానికి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలపై బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు ప్లేడే యన్..1,50% పీహెచ్డీల ఎత్తివేత,మెడికల్ బోర్డు పునరుద్ధరణ,సొంత ఇంటి కల,35 % లాభల వాటా, నూతన బొగ్గు గనులు, పెర్క్స్ పై ఆదాయ పన్ను రాయితీ,మారు పేర్లు మార్పు,ప్రమోషన్ పాలసీలు,ట్రాన్స్ఫర్ పాలసీ పునరుద్ధరణ లాంటి సమస్యల పరిష్కారానికి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం,కార్మికుల



ఆర్థిక ప్రయోజనాలను కాపాడే విషయంలో,నూతన హక్కుల సాధనలో ఎల్లపుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అశ్వక్ , విశ్వేశ్వరరావు,కోటి,సురేష్ , ఐ.వి రెడ్డి ,చంద్రమౌళి, రత్నాకర్,రఫీ,కిషన్ రావు, రషీద్,బాలు,పొట్టి కిరణ్, చంద్రశేఖర్,వెంకటస్వామి, మురళి,రాజశేఖర్,కట్ట కృష్ణ ,సదానందం, ఏ.రాజేశ్వరరావు,అప్రోచ్, గుత్తుల నవీన్,డి.శ్రీనివాస్ , రాజశేఖర్,జితేందర్ రెడ్డి, యాకూబ్,నజీర్,హమీద్, హనుమంతు,చంద్రగిరి మోహన్,ఎర్రబెల్లి ఈశ్వర్, ఈర్ల నగేష్,దొడ్డపల్లి రమేష్, బండి రామకృష్ణ,రావుల చంద్రశేఖర్,గుండె రమేష్, సంతోష్,కాల్ మధు, వేణు, భవాని శంకర్,ఉపేందర్, అశోక్,తుమ్మూరు నాగయ్య ,దామోదర్, వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్, మహేష్ ,ఎల్లం కోరి,సతీష్ రెడ్డి,వినోద్,అక్బర్,బాషా, గుడిపల్లి శ్రీనివాస్ ,ఆకుల వెంకటేశ్వర్లు,కొమురయ్య, పిచ్చయ్య ,ఈ శ్రీనివాస్, చంద్రశేఖర్ ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం ఖమ్మం ఖిల్లా,జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ. 29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఇట్టి నిధులలో రూ.15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ, రూ. 14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు. రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు.జాఫర్ బావి, ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు.తలపెట్టిన పునరుద్ధరణ పనులు,సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రివర్యుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్,బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు. చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు.పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు.మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్, బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు, మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు.రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్క్, బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు. బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి, అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు. బౌద్ధ స్థూపం వద్ద ఉన్న



స్థలంలో గ్రీనరీతో పాటు,ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ,పరిశుభ్రత, రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు. హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి,బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు,నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్, అధికారులు,తదితరులు ఉన్నారు.

# అయోధ్య మరణం సీపీఐ పార్టీకి తీరని లోటు

జూలూరుపాడు, ఆగష్టు 07( ప్రజా జ్యోతి )
జూలూరుపాడు మండల కేంద్రంలో మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అయోధ్య చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల సిపిఐ అధ్యక్షుడు గుండీ పిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ అయోధ్య మరణం సీపీఐ పార్టీకి తీరని లోటని అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అయోధ్య మరణం ఈ ప్రాంత ఉద్య మాలకు తీవ్ర లోటు అని వారి ఆశసాధన కు కృషి చేయాలని కోరారు సందర్భంగా సీపీఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అయోధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. సహాయ కార్యదర్శి ఎస్కే



నాగుల్ మీరా, సీపీఐ నాయకులు యాలంకీ మధు, గార్ల పాటి వీరభద్రమ్,యాస రోశయ్య, గుండే పిన్ని మధు సుదన్ రావు, సిరిపురపు వెంకటేశ్వర్లు, కంచర్ల రాఘవేంద్రరావు, కొండా వీరయ్య, వల మల్ల సామేలు, నిమ్మటూరి లచ్చయ్య , అనుమలఅశోక్, చెరుకుమల రాజేశ్వరరావు ,%ంని% చాంద్ పాషా, రాయపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# విజృంభిస్తున్న వైరల్ ఫీవర్స్...!

- **జోరు అందుకుంటున్న డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్స్...**
- **రోజురోజుకీ పెరుగుతున్న వైరల్ ఫీవర్ బాధితులు**
- **కిటకిట లాడుతున్న చర్ల ప్రభుత్వాసుపత్రి**

చర్ల , ఆగష్టు 07:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో వర్షాకాలం మొదలవడంతో మండలంలో వైరల్ ఫీవర్స్ కూడా మెల్లగా జోరందుకుంటున్నాయి. మొన్నటిదాకా మలేరియా మండల వాసులను ఇబ్బంది పెడితే ఇప్పుడు మెల్లగా డెంగు, టైఫాయిడ్ వైరల్ ఫీవర్ జ్వరాలతో చర్ల మండల వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మెల్ల మెల్లగా జోరు అందుకుంటున్న వైరల్ ఫీవర్ ల తో చర్ల మండలంలోని ప్రభుత్వాసుపత్రికి రోజురోజుకీ రోగులు పెరుగుతున్నారు. ఈ సందర్భంలో గురువారం చర్ల మండలంలోని వనవాసి కళ్యాణ పరిషత్ కి సంబంధించిన 12 మంది చిన్నారులు వైరల్ ఫీవర్ బారిన పడి అస్వస్థతకు గురి అయి చర్ల సి హెచ్ సి ప్రభుత్వాసుపత్రిలో చేరడం జరిగినది . చర్ల ప్రభుత్వ ఆసుపత్రి సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాయి వర్ధన్ వనవాసి చిన్నారులకు పరీక్షలు నిర్వహించి వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నారని రక్త పరీక్షల్లో నిర్ధారణ అయిందని తెలియజేశారు. వారందరికీ చికిత్స చేసి నీరసం తగ్గేందుకు సెలయిన్ పెట్టడం జరిగినది ఇదేవిధంగా చర్ల మండలంలో వైరల్ ఫీవర్ తో మరికొందరు గురువారం చర్ల సిహెచ్ సి సెంటర్లో చేరడం జరిగినది .ఇదే విషయమై డాక్టర్ సాయి వర్ధన్ మాట్లాడుతూ ప్రతిరోజు 200 నుండి 250 వరకు రోగులు చర్ల సి హెచ్ సి కి వస్తున్నారని వారిలో చాలామంది కి వైరల్ ఫీవర్స్ వస్తున్నాయని అన్నారు .వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు పట్ల చర్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటిని నిలువ ఉంచకుండా చూసుకోవాలని,దోమలు రాకుండా దోమతెరలు కట్టుకోవాలని కాచి చల్లార్చిన నీరు త్రాగాలని జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఎవరైనా వైరల్ ఫీవర్ తో బాధపడినట్లయితే చర్ల మండలంలో గల సిహెచ్ సి సెంటర్ కి రావాలని ఇక్కడ డాక్టర్లు



అందరూ అందుబాటులో ఉన్నారని మందులు కూడా అందుబాటులో ఉన్నాయని రక్త పరీక్షలు కూడా రోజు చేస్తున్నామని ఈ సదుపాయాన్ని చర్ల మండల వాసులు వినియోగించుకోవాలని వైరల్ ఫీవర్ లు విష జ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది.

# ఆ గ్రామాల్లో ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

**- తెలంగాణ ఆదివాసి నాయకులు మడివి రమేష్**

పినపాక,ఆగష్టు 07(ప్రజాజ్యోతి)

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఈనెల 9న అన్ని గ్రామాల్లో ఆదివాసీలు ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) జిల్లా నాయకులు మడివి రమేష్ పిలుపునిచ్చారు.పినపాక మండల



పరిధిలోని చింతలపాడు గ్రామంలో ఆదివాసీలతో కలిసి గురువారం జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఈనెల 1 నుంచి 15 వరకు ఆదివాసీ దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా తెలియజేశారు . 9న ప్రతి గ్రామంలో ఆదివాసీ జెండా ఎగరాలని, ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఆదివాసీ వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలన్నారు. మణిపూర్ రాష్ట్రంలోని ఆదివాసీల రక్షణకు కేంద్రం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసి దినోత్సవ నిర్వహణ కార్యక్రమంలో భాగంగా చింతలపాడు గ్రామంలో జెండా ఆవిష్కరణ అనంతరం ఆదివాసీలు సాంప్రదాయ నృత్యాలతో, కొమ్ము డాన్సులతో అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు

పినపాక, ఆగష్టు 07(ప్రజాజ్యోతి)
వర్షాకాలం సీజన్ కావడంతో జ్వరాలు వచ్చే అవకాశం ఉన్న నేపద్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నామని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని తెలియజేశారు. గురువారం పినపాక మండల



పరిధిలోని చింతలపాడు వలస ఆదివాసి గ్రామంలో మొబైల్ డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు సలహాలు చేస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాజా మునేశ్వరి, వైద్య సిబ్బంది, ఆశాలు, పాల్గొన్నారు

# ఇంటి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు చేపడుతున్నాం

పినపాక, ఆగష్టు 07(ప్రజాజ్యోతి)
పినపాక మండలంలో ఇంటి ఇంటికి మిషన్ భగీరథ త్రాగునీరు అందించే విధంగా చర్యలు చేపడుతున్నామని పినపాక మండల ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఆయన పినపాక మండలం బెస్తగూడెం గ్రామంను సెక్రెటరీ అశోక్ తో కలిసి పరిశీలించారు. బెస్త గూడెం గ్రామంలో గతంలో భగీరథ కనెక్షన్ లేకపోవడంతో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సహకారంతో నివేదిక తయారు చేశామని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో ఆ గ్రామానికి తాగునీరు



అందిస్తామని తెలియజేశారు. మిషన్ భగీరథ నీటిని వృధా చేయవద్దని , కచ్చితంగా మీరు వృధా కాకుండా నల్లాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ నీరు సురక్షితమని కచ్చితంగా వాటిని త్రాగవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై కరపత్రాలతో ప్రచారం.

జూలూరుపాడు, ఆగష్టు 07(ప్రజా జ్యోతి )
జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రతి ఇంటికి కరపత్రాలను కేంద్ర ప్రభుత్వం మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు, ఈ కార్యక్రమంలో కేంద్ర బిజెపి సభ్యురాలు దొడ్డ అరుణ రాష్ట్ర బిజెపిసభ్యులు చిలుకూరి రమేష్. సిరిపురపు ప్రసాద్ తెల్లం నరసింహారావు దొర నిమ్మటూరి రామారావు పాల్గొని బిజెపి ప్రభుత్వం మోడీ సారథ్యంలో అమలవుతున్న పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు ప్రతి గ్రామంలో రోడ్లు మరుగుదొడ్ల నిర్మాణం ఉచిత బియ్యం పథకాలను ప్రచారం చేస్తున్నారు రైతులకు అందిస్తున్న సాయం పెట్టుబడులు వరి ధాన్యం సేకరణ యువత కోసం ఉద్యోగాలు ఆడబిడ్డకు బిజెపి వందనం పసుపు బోర్డు రామగుండం ఏరువులకర్మాగారం . సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాకతీయ టెక్స్టైల్ మిల్స్ వందే భారత రైలు తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది. ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

### జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు?

న్యూఢిల్లీ,ఆగస్ట్7(ప్రజాజ్యోతి): ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

## గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టుల మూల్యాంకన బలపాటుకు జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ పది రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలు

హైదరాబాద్
హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు



పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్) ద్వారా పలు రాష్ట్రాలతో కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా, దేశంలోని గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్ట్ మూల్యాంకన వ్యవస్థ మరింత బలపడనుంది. ఈ ఒప్పందాలు, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూ-జీకేవై) కింద ప్రాజెక్ట్ అప్రైజల్ వ్యవస్థను మెరుగుపరచడం లక్ష్యంగా, అరుణాచల్ ప్రదేశ్, త్రిపురా, జమ్మూ %ఒ% కాశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, నాగాలాండ్, అస్సాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ అధికారులతో కుదుర్చబడ్డాయి. ఈ కార్యక్రమం ఎన్ఐఆర్డీపీఆర్ రాజేంద్రనగర్ క్యాంపస్లో నిర్వహించబడింది. భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నుండి ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు. డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఐఏఎస్, డైరెక్టర్ జనరల్, ఎన్ఐఆర్డీపీఆర్ మాట్లాడుతూ, "ఈ ఒప్పందాలు గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు సహాయపడతాయి. ప్రాజెక్ట్ మూల్యాంకనంలో గుణాత్మకత మరియు పారదర్శకత కలుగజేయడం అనేది ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం." దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన - 2.0 కు జాతీయ స్థాయి ప్రాజెక్ట్ అప్రైజల్ ఏజెన్సీగా ఎన్ఐఆర్డీపీఆర్ బాధ్యతను మరొక్కసారి పునరుద్ఘాటించారు. శ్రీ సతీష్ కుమార్, డైరెక్టర్ - ప్రాజెక్ట్ అప్రైజల్, ఈ శిక్షణా కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఆయన అప్రైజల్ విధానంపై సమగ్ర అవగాహన కల్పించి, ఒప్పందాలపై సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే, ఎన్ఐఆర్డీపీఆర్ ప్రాజెక్ట్ అప్రైజల్ బృందం నిపుణులు విశ్లేషణాత్మక ప్రజెంటేషన్లను అందించారు. కేంద్ర మంత్రిత్వశాఖ తరఫున శ్రీమతి మేరీ థామస్, అండర్ సెక్రటరీ (నైపుణ్యాలు), మరియు శ్రీ శశి కుమార్ యాదవ్, మిషన్ మేనేజర్ పాల్గొన్నారు. వారు గ్రామీణ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యాన్ని విస్తరించే దిశగా మంత్రిత్వశాఖ ప్రయత్నాలను వివరించారు. ఈ అవగాహన ఒప్పందాల ద్వారా ఆశించబడుతున్న ముఖ్య ప్రయోజనాలు: దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన




మరియు ఇతర పథకాల ప్రాజెక్టుల శీఘ్ర మరియు సమర్థవంతమైన అప్రైజల్ రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్లు మరియు జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ మధ్య మెరుగైన సమన్వయం గ్రామీణ నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టుల మూల్యాంకనకు ప్రామాణిక విధానాల స్థాపన పథకాల పర్యవేక్షణ మరియు అమలులో నాణ్యత పెంపు ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి సీఈఓలు (ప్రధాన కార్యనిర్వాహక అధికారులు), ప్రాజెక్ట్ మేనేజర్లు, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్లు పాల్గొన్నారు. చివరిలో రాష్ట్రాల ప్రతినిధులతో ప్రశ్నోత్తర సమావేశం జరిగింది. జాతీయ గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ సంస్థ, తన శిక్షణ, సామర్థ్యాభివృద్ధి, విధాన మద్దతు సేవల ద్వారా దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధికి అంకితంగా పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను అమలు చేసే లోపల భాగస్వామిగా నిలుస్తోంది.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిపార్టీ సత్తా చాటాలి

### బిజెపితోనే ఎల్కతుర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు
### బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి, ఆగస్టు 7(ప్రజాజ్యోతి): ఎల్కతుర్తి మండలం దామర గ్రామంలో ప్రతి





ఒక్కరూ గడప గడపకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి సమీక్షించుకుంటూ ప్రతి ఒక్కరికి తెలియపరిచారు అలాగే మన మోడీ వివిధ దేశాలలో అంకిత భావం కలిగి ఉన్న మోడీ ఎంతో బలమైన నాయకుడు రామమందిర్ స్థాపించినారు, అలాగే నిరుపేదలకు ప్రతి ఒక్క రేషన్ కార్డు పైన ఉచిత బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది, అలాగే స్మశాన వాటిక అలాగే వీధిలైట్లు డ్రైనేజ్, వాపస్ యోజన పథకం ద్వారా ఇల్లు కూడా ఇవ్వడం జరుగుతుంది. అలాగే విద్యుత్ కొరత ఎవరికైతే ఉందో వారికి కూడా సోలార్ సిస్టం సబ్సిడీ కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. అలాగే ముద్ర లోన్స్ ఇస్తుంది, అలాగే ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఏటా పిఎం కిసాన్ 6000 చొప్పున అందజేయడం జరుగుతుంది. రైతులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కూడా 2089 నిర్ణయించడం జరుగుతుంది. వ్యవసాయ రంగానికి పనిముట్ల కోసం సబ్సిడీ ధర అందజేయడం జరుగుతుంది. రైతులకు ఎరువులు కూడా సబ్సిడీ ద్వారా యూరియా 2020 డిఏపి ఇతర ఎరువుల పైన కూడా కేంద్రం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. 100 రోజుల ఉపాధి హామీ కూడా నిరుపేదలు కూలి పని కోసం వెళ్లిన వారికి కూడా కేంద్ర నుండి డబ్బులు ఇవ్వడం జరుగుతుంది అలాగే ప్రతి ఏటా మొక్కల పెంపకం ద్వారా గ్రామ పంచాయతీకి మొక్కల పంపిణీ కూడా చేయడం జరుగుతుంది. గ్రామ సడక్ యువజన పథకం ద్వారా వంతెనలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే జాతీయ రహదారులు కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుంది. అలాగే పాకిస్తాన్ వారు మన భారతదేశంలో కి వచ్చి నువు ముస్లిమా హిందువా అని అడిగి చంపినారు మోడీ ఊరుకోలేదు, సింధూర్ అనే పేరుతో పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. అలాగే నిన్నటికి నిన్న చంపిన వారిని కూడా మట్టుబెట్టారు ఉచిత గ్యాస్ సిలిండర్ పైన కూడా కేంద్ర ప్రభుత్వం 500 రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో ఉన్నాయి కానీ ఇవన్నీ కూడా మన బీజేపీతోనే సాధ్యం అని మనం ప్రతి ఒక్కరికి గడపగడపకు వెళ్లి సమీక్షించి వారి సందేహాన్ని తెలుసుకోవాలి ప్రతి ఒక్కరి స్థితి గతి ఎలా ఉంది ఎలా అయితే బాగుంటుంది ఎలా అయితే ముందుకు కొనసాగా సాగుతాం అనే దాని గురించి దిశా నిర్దేశంగా మనం కొనసాగాలి రాబోయే స్థానిక ఎలక్షన్ లో ఇలా అయితే ముందుకు కొనసాగుతాం అనే దాని గురించి మనం ముందుకు కొనసాగాలి అలాగే మన దామెర గ్రామంలో నిన్నటికి నిన్న కూడా సుధాకర్ దొర ఇంటి వద్ద నుండి కోమ్మిడి మోహన్ రెడ్డి కొట్టం వద్ద వరకు కూడా సిసి రోడ్ నిర్మాణం జరిగింది అలాగే కంప నాగరాజు ఇంటి నుండి నరిగె రాజు ఇంటి వద్ద వరకు కూడా సిసి రోడ్ నిర్మాణం జరిగింది. అలాగే ఐదో వార్డులో నీటి కొరత బాగా ఏర్పడడం వలన మనం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అంబిరి రాములు ఇంటి వద్ద బోర్వెల్ వేయడం జరిగింది. ఇలా మరెన్నో మన గ్రామ అభివృద్ధి కోసం మనం ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఇలా మనం ప్రతి ఒక్కరం కలిసికట్టుగా పనిచేసి సత్తా చాటాలి స్థానిక ఎలక్షన్లో కూడా ఇలాగనే మన కొనసాగాలి ప్రతి ఒక్కరం గడపగడపకు వెళ్లి ప్రచారం చేయాలి ఏది అయినా బీజేపీతోనే సాధ్యం అని తెలియచేశారు.

## హైకోర్టులో కుప్పకూలిన మరో లాయర్

మొదటిపేజీ తరువాయి..

పరస అనంత నాగేశ్వరరావు (45)గా గుర్తించారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం.. విధుల్లో భాగంగా నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లోని హైకోర్టుకు వెళ్లారు. కోర్టు ఆవరణలో కేసులకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి వచ్చింది. గుండెపోటు- రావడంతో కోర్టు ప్రాంగణంలోని కుప్పకూలారు. తోటి లాయర్లు, సిబ్బంది హుటాహుటిన స్పందించారు. ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు- వైద్యులు నిర్ధారించారు. బాధితుడు ఒక్కసారిగా కుప్పకూలడం అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజీలో రికార్డు అయ్యింది. మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. కాగా.. నాగేశ్వరరావుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా.. గతంలో హైకోర్టులో వాదనలు వినిపిస్తూనే న్యాయవాది పసునూరు వేణుగోపాలరావు(66) గుండెపోటుతో కోర్టు హాలులోనే కుప్పకూలిపోయారు. భోజన విరామానికి ముందు 21వ కోర్టు హాలులో ఈ ఘటన జరిగింది. అక్కడే ఉన్న న్యాయవాదులు వెంటనే ఆయన్ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు- డాక్టర్లు చెప్పారు. వేణుగోపాలరావు మృతితో 21వ కోర్టు హాలుతోపాటు- ఇతర కోర్టుల్లోనూ న్యాయమూర్తులు అత్యవసర పిటిషన్‌లు మినహా ఇతర విచారణలను నిలిపివేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వేణుగోపాలరావు వనస్థలిపురంలోని హిల్‌కాలనీలో నివాసం ఉండేవారు.

## కొత్త యుఎస్ కాన్సుల్ జనరల్‌గా లారా విలియమ్స్

మొదటిపేజీ తరువాయి..



రావడం తనకు ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతటా యుఎస్-ఇండియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి తాను ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. భారత్, అమెరికా మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపర్చడానికి తాను ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానన్నారు. హైదరాబాద్‌ను గొప్ప ప్రాంతంగా అభివర్ణించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ స్థానంలో లారా విలియమ్స్ వచ్చారు. ఆమె గతంలో యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో ఎంటర్‌ప్రైజ్ సర్వీసెస్‌కు డిప్యూటీ- చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్‌గా పనిచేశారు. వాషింగ్టన్‌లోని దౌత్యవేత్తలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాయబార కార్యాలయాలను అనుసంధానించే సమాచార సాంకేతిక వేదికల సూట్‌ను నిర్వహించారు. తన కెరీర్ మొత్తంలో సున్నితమైన డేటాను భద్రపరచడం, ప్రజా దౌత్యాన్ని విస్తృతం చేయడానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి విధులు చేపట్టారు. నికోసియా, అల్జీర్స్, రోమ్, మెక్సికో నగరాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలలో విధులు నిర్వర్తించారు.

## అందరి లెక్కలు సరిచేస్తాం

మొదటిపేజీ తరువాయి..

అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎ÷-లాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు




తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెళ్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967